**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

**98498 39560**

Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994


Dare to Write... Dare to fight

# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక




సంపుటి : 5 | సంచిక : 93 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేది: గురువారం 2-4-2026 | పేజీలు : 10 | E-mail:vajrabharathi@gmail.com



## స్వర్ణాంధ్ర కోసం 6 సూత్రాలతో ముందుకెళ్తున్నాం

### రాజధాని అమరావతిని ఎవరూ ఏం చేయలేరు

### వైసీపీ మూడు ముక్కలాట ఆడిందన్న చంద్రబాబు

స్వర్ణాంధ్ర అభివృద్ధి కోసం ఆరు సూత్రాలతో ముందుకు వెళ్తున్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా నెల్లూరు జిల్లా ఉదయగిరి జిల్లాలోని వింజమూరులో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీపై మండిపడ్డారు.. గత ఐదేళ్లు అరాచక, విధ్వంస పాలన సాగిందని ధ్వజమెత్తారు.

- మిగతా 2వ పేజీలో



## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీలు టచ్‌లో ఉన్నారు: కవిత

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు తమతో టచ్‌లో ఉన్నారని, సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు ప్రకటిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, అసెంబ్లీలో సమయం అంతా అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం తిట్లు, విమర్శలు చేసుకోవడానికే సరిపోయిందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను శ్రీరాముడిని, కేసీఆర్ రావణుడు అని చెబుతున్నారని, కానీ శకుని ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. తాను బర్బరీకుడిని అని ముఖ్యమంత్రి చెప్పుకుంటుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో మావోయిస్టులు కూడా తమ పార్టీలోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారిది, తమది ఒకే అజెండా అని తెలిపారు. పార్టీ ఆవిర్భావానికి ముందు ఉమాభారతి సహా ఇతర

- మిగతా 2వ పేజీలో


# రాజధాని బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న హోంశాఖ సహాయమంత్రి**

- అమరావతికి రాజ్యాంగపరమైన రక్షణ కల్పించడమే బిల్లు ప్రధాన ఉద్దేశం..
- ఆంధ్రప్రదేశ్ అధికారిక రాజధానిగా అమరావతి ఖరారు ..
- చట్టంలోని సెక్షన్ 5(2) కు సవరణ కోరుతూ తీర్మానం ఆమోదం..
- రాష్ట్రపతి సంతకం చేసిన వెంటనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల..

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ రోజు లోక్‌సభలో ఏపీ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026 ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర హోంశాఖ ఇప్పటికే స్పీకర్ కార్యాలయానికి సమాచారం అందించింది. రాష్ట్ర విభజన తర్వాత నెలకొన్న రాజధాని సందిగ్ధతకు ముగింపు పలికేలా, అమరావతికి రాజ్యాంగపరమైన రక్షణ కల్పించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. విభజన చట్టంలోని సెక్షన్ 5ను సవరించడం ద్వారా అమరావతిని ఆంధ్రప్రదేశ్ అధికారిక రాజధానిగా ఖరారు చేస్తూ కేంద్ర హోం శాఖ లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టనుంది. గత కొంతకాలంగా రాజధాని విషయంలో కొనసాగుతున్న న్యాయపరమైన చిక్కులు, రాజకీయ సందిగ్ధతలకు

- మిగతా 2వ పేజీలో





## అస్సాంలో మూడోసారి.. మేమే!

### కాంగ్రెస్ యువరాజుకు వందోసారి ఓటమి తథ్యం

### అస్సాం ఎన్నికల ప్రచారంలో తేల్చిచెప్పిన ప్రధాని మోదీ

గువాహటి: అస్సాంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చొరబాటుదార్ల రక్షణ కోసం చట్టం తీసుకొస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ కుట్రలను సాగనిచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆయన బుధవారం అస్సాంలో

- మిగతా 2వ పేజీలో

## వారిద్దరినీ ఓడిస్తేనే కేరళకు మంచి రోజులు

- త్రివేండ్రం కమ్యూనిస్టు, ఢిల్లీ కమ్యూనలిస్టు
- కేరళ సీఎం విజయన్, ప్రధాని మోదీపై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం
- లెఫ్ట్ ఫ్రంట్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే..
- కేరళలో రేవంత్ ఎన్నికల ప్రచారం
- సీఎంవ్యాఖ్యలను తప్పుబట్టిన కూనంనేని

హైదరాబాద్: కేరళలో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్)కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టేనని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీ కమ్యూనలిస్టు ప్రధాని నరేంద్ర మోదీ, తివేండ్రం కమ్యూనిస్టు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ఓడగొడితేనే కేరళకు మంచి రోజులు వస్తాయన్నారు. మోదీవిజయన్‌లవి విభిన్న భావజాలాలైనా,

- మిగతా 2వ పేజీలో





# దాడులు ఉధృతం

- కువైట్ విమానాశ్రయంపైకి ఇరాన్ డ్రోన్లు
- చమురు ట్యాంక్ పేలి భారీగా మంటలు
- ఖతర్‌లో చమురు నౌకపైనా దాడులు
- యూఏఈలో భారతీయునికి గాయాలు
- ఇరాన్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం
- టెహ్రాన్‌లో ఫెంటానిల్ ఫ్యాక్టరీపై దాడి

దుబాయ్/వాషింగ్టన్: పశ్చిమాసియాలో ఇజ్రాయెల్అమెరికా, ఇరాన్ నడుమ యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతూనే ఉంది. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇరాన్ బుధవారం దాడులకు దిగింది. అక్కడి ఇంధన నిల్వ ట్యాంకులనే లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు ప్రయోగించింది. ఒక ట్యాంక్ పేలిపోయి విమానాశ్రయంలో భారీగా మంటలు చెలరేగినట్టు కువైట్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. ఖతర్ తీర సమీపంలో ఆ దేశానికి చెందిన ఓ చమురు నౌకపై కూడా ఇరాన్ క్రూయిజ్ క్షిపణితో దాడి చేసింది.



## 1100 కోట్లు గంగలో పోసినట్టేనా..?

- అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ సంచలన లెక్కలు..!
- అమరావతి టవర్ల వ్యయంపై జగన్ సంచలన ఆరోపణలు
- రూ.1100 కోట్ల తాత్కాలిక భవనాలపై విమర్శలు
- చదరపు అడుగు ఖర్చుపై గణాంకాలతో ప్రశ్నించిన జగన్
- పార్లమెంట్, సెక్రటేరియట్‌తో పోల్చి ప్రభుత్వాన్ని నిలదీత

- 2లో

## త్వరలో యుద్ధానికి తెర.. లేదు వినాశనమే!

### ట్రంప్ పూటకో మాట నాటోకు గుడ్‌బై అంటూ సంకేతాలు

దుబాయ్: ఇరాన్‌పై దాడులకు తెర దించే విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేశారు. రెండు మూడు వారాల్లో పోరుకు పూర్తిస్థాయిలో స్వస్తి పలుకుతానని మంగళవారం ఆయన ప్రకటించారు. నాటో కూటమి నుంచి అమెరికా వైదొలిగే అవకాశాలను పరిశీలిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. "ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయబోదనని నమ్మకం కలిగిన

- 2లో



## రాజధాని బిల్లుకు లోక్‌సభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సవరణతో శాశ్వతంగా తెరపడనుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు ద్వారా "బ్రాజ=జూ పరిధిలోని ప్రాంతమంతా అమరావతిగా గుర్తించబడుతుంది. ఇవాళ ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగే కేంద్ర కేబినెట్ భేటీలో ఈ సవరణ బిల్లుకు అధికారికంగా ఆమోదం తెలపనున్నారు. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. దీని ద్వారా ఏపీ రాజధాని అమరావతి హోదాపై ఉన్న న్యాయపరమైన, సాంకేతిక పరమైన చిక్కులు తొలగిపోయి.. కేంద్రం నుంచి అందే నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు మార్గం సుగమం కానుంది. ఏపీ రాజకీయాల్లో, రాష్ట్ర అభివృద్ధిలో ఈ బిల్లు అత్యంత కీలకం కానుంది. గత కొన్నేళ్లుగా అమరావతి రాజధాని విషయంలో కొనసాగుతున్న ఉత్కంఠకు ఈ పార్లమెంటు బిల్లుతో ఒక స్పష్టత రానుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను వేగవంతం చేయడంతో ఏపీ ప్రజలు, అమరావతి రైతులు ఈ పరిణామంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. 2014 విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఉంటుందని చెప్పారు. అమరావతి అనే పేరును స్పష్టంగా పొందుపరచలేదు. గత ప్రభుత్వ హయాంలో తలెత్తిన 3 రాజధానుల గందరగోళం భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే, విభజన చట్టంలోనే అమరావతి పేరు ఉండాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం సెక్షన్ 5(2) కు సవరణ కోరుతూ తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ ఆమోదించింది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని కేంద్ర హోం శాఖకు పంపిచింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. సాధారణంగా ఇటువంటి అంశాలపై నిర్ణయం తీసుకోవడానికి చాలా సమయం పడుతుంది. అయితేడ ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సమన్వయం కారణంగా ఈ ప్రక్రియ వేగంగా జరిగింది. కేంద్ర కేబినెట్ ఈ ప్రతిపాదనను పరిశీలించి ఆమోదం తెలిపిన తర్వాత, దీనిని ఒక సవరణ బిల్లు రూపంలో పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. మొదట లోక్‌సభ, తర్వాత రాజ్యసభ ఈ బిల్లును ఆమోదిస్తాయి. పార్లమెంట్ ఆమోదించిన తర్వాత 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు అధికారికంగా చేరుతుంది. దీనివల్ల అమరావతికి చట్టబద్ధమైన హోదా లభిస్తుంది. ఈ చట్టపరమైన రక్షణ వల్ల భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, పార్లమెంట్ చట్టాన్ని మార్చకుండా రాజధానిని మార్చడం సాధ్యం కాదు. ఇది అమరావతి ప్రాంత రైతులకు, అక్కడ పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు, ప్రజలకు భరోసా కల్పిస్తుందనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఉంది.

ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో గత కొన్నేళ్లుగా నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అమరావతిని రాష్ట్ర అధికారిక రాజధానిగా స్థిరపరుస్తూ, దానికి చట్టబద్ధత కల్పించే లక్ష్యంతో ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లును రేపు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. మొదట లోక్‌సభ, తర్వాత రాజ్యసభలో ఆమోదం అనంతరం ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీలు టచ్‌లో ఉన్నారు: కవిత

(మొదటి పేజీ తరువాయి)

పెద్దలను కలిసి ఆశీర్వాదం తీసుకుంటానని కవిత తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కోసం పోరాటం చేస్తామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు దక్కకుండా జీవోల పేరుతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 40 లక్షల కుటుంబాలలోని విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండగా, ప్రభుత్వం మాత్రం వారికి న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారో చెప్పాలని నిలదీశారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు రేషన్ కార్డుల ఏరివేత కార్యక్రమం పెట్టుకుందని ఆరోపించారు. 15 లక్షల రేషన్ కార్డులు తీసివేయాలని చూస్తోందని మండిపడ్డారు.

## త్వరలో యుద్ధానికి తెర.. లేదు వినాశనమే!

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే దాడులు నిలిపేస్తా. కాల్పుల విరమణకు ఇరాన్ అంగీకరిస్తుందా లేదా అనే దానితో నిమిత్తం లేకుండా ఆ మేరకు నిర్ణయం తీసుకుంటా"అని చెప్పారు. హోర్ముజ్ జలసంధిని తెరిపించే బాధ్యతను అక్కడి నుంచి చమురు దిగుమతులపై ఆధారపడే దేశాలకే వదిలేస్తానని అధ్యక్షుడు చెప్పుకొచ్చారు. మరోవైపు గల్ఫ్‌లో అమెరికా సేనల మోహరింపు మాత్రం పెరుగుతూనే ఉంది. మరో 10 వేల మందికి పైగా సైనికులను తరలిస్తున్నట్టు తాజాగా వార్తలు వెలువడుతున్నాయి! యూఎస్ఎస్ జార్జి డబ్ల్యూ బుష్ విమాన వాహక నౌక కూడా మూడు డిస్ట్రాయర్ నౌకలు, 6,000 మంది సెయిలర్లతో గల్ఫ్ బాట పట్టినట్టు పెంటగాన్ వర్గాలు చెబుతున్నాయి. ఇదంతా ఇరాన్‌పై భూతల దాడుల నిమిత్తమేనన్న అనుమానాలకు ఊతమిచ్చేలా ట్రంప్ బుధవారం తన ట్రూత్ సోషల్ సైట్‌లో పోస్టులు చేశారు. "హోర్ముజ్‌ను తక్షణం తెరవాల్సిందే. లేదంటే బాంబులతో ఇరాన్‌ను సర్వనాశనం చేస్తాం. దాంతో ఆ దేశం రాతియుగాల కాలానికి వెళ్తుంది"అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు!

## స్వర్ణాంధ్ర కోసం 6 సూత్రాలతో ముందుకెళ్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తన జీవితంలో ఇలాంటి వ్యక్తిని, పార్టీని చూడలేదన్నారు. వైసీపీది మూడు ముక్కలాట.. మూడు రాజధానులు నినాదం అని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతి కోసం ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేస్తే కనీసం అసెంబ్లీకి కూడా రాలేదని ధ్వజమెత్తారు. వైసీపీ అని చెప్పుకునేందుకు ఆ పార్టీ నేతలు సిగ్గు పడాలన్నారు. అమరావతిని ఇంచు కూడా కదిలించలేరని.. ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. "రాజధాని మీద దుష్ప్రచారం చేశారు. ముంపు ప్రాంతం, స్మశానం అంటూ హేళన చేశారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా పింఛన్లు పెంచి ఇస్తున్నాం. రూ.2730 కోట్లు నెలకు ఖర్చు పెడుతున్నాం. ఇప్పటికే రూ.60 వేల కోట్లు పింఛను కింద అందించాం. స్టూడెంట్స్ స్కూల్‌కి వెళ్లేలోపు తల్లుల అకౌంట్‌లో డబ్బులు వేస్తాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరం వాటర్ ఉదయగిరికి కూడా వస్తాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ౹ా4 ను తీసుకొచ్చాం. 25 వేల కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అదానీ సిద్ధంగా ఉన్నారు. నెల్లూరుకు పోర్టులు ఉన్నాయి..

# దాడులు ఉధృతం



దాంతో అందులోని 21 మంది సిబ్బందిని హుటాహుటిన ఖాళీ చేయించారు. యూఏఈలోని ఫుజైరాలో డ్రోన్ శకలాలు తాకి ఒక వ్యక్తి మరణించాడు. బహ్రెయిన్‌పై కూడా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగింది. పలు క్షిపణులు, డ్రోన్లను నేలకూల్చినట్టు జోర్డాన్, సౌదీ అరేబియా ప్రకటించాయి. యూఏఈలోని ఉమ్ అల్ థౌబ్ పారిశ్రామిక ప్రాంతంపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడిలో ఒక భారతీయుడు గాయపడ్డాడు. బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తి మరణించాడు. తన ప్రధాన శత్రువైన ఇజ్రాయెల్‌పై కూడా ఇరాన్ భారీ స్థాయిలో విరుచుకుపడింది. దేశవ్యాప్తంగా పలు నగరాలపై క్షిపణులు, డ్రోన్ల వర్షం కురిపించింది. దాంతో ఎక్కడ చూసినా సైరన్ల మోత విన్పించింది. ఐదుగురికి పైగా గాయపడ్డట్టు సమాచారం. హూతీ రెబెల్స్ కూడా ఇజ్రాయెల్‌పైకి క్షిపణులు ప్రయోగించారు! ఉత్తర ఇరాక్‌లోని ఇర్బిల్‌లో బ్రిటన్ ఇంధన సంస్థ బీపీకి చెందిన నిల్వ కేంద్రంపై డ్రోన్ దాడులు జరిగాయి. దాంతో అక్కడ మంటలు చెలరేగినట్టు సమాచారం. ఇరాన్‌కు దన్నుగా యుద్ధ రంగంలోకి దిగేందుకు సిద్ధమని రష్యా అనుకూల చెచెన్ ఫైటర్లు ప్రకటించారు! పోరును మరింత ఉధృతం చేసేందుకు ఇజ్రాయెల్ వ్యతిరేక శక్తుల మద్దతు కూడా కూడగడతామని ఇరాన్ సుప్రీం నేత మొజ్తబా ఖమేనీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరోవైపు పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు చైనా, పాకిస్తాన్ ఐదు సూత్రాల ప్రణాళికను ప్రతిపాదించాయి.

### దద్దరిల్లిన టెహ్రాన్

అమెరికా, ఇజ్రాయెల్ కూడా ఇరాన్‌పై తీవ్ర స్థాయిలో దాడులకు దిగాయి. రాజధాని టెహ్రాన్ పేలుళ్లతో దద్దరిల్లిపోయింది. ఒకప్పటి అమెరికా రాయబార కార్యాలయ భవన ప్రాంగణం భారీగా దెబ్బ తింది. టెహ్రాన్‌లో ఫెంటానిల్ ఉత్పత్తి చేస్తున్న టోఫిక్ దారు కర్మాగారాన్ని బాంబులతో నేలమట్టం చేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. దాన్ని రసాయినిక ఆయుధాల తయారీకి ఇరాన్ వాడుతోందని ఆరోపించింది. లెబనాన్‌పై కూడా ఇజ్రాయెల్ దాడుల తీవ్రత కొనసాగింది. రాజధాని బీరూట్‌పై జరిగిన దాడులకు ఐదుగురు బలైనట్టు ఆరోగ్య శాఖ పేర్కొంది. ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతాల నుంచి తమ సైన్యం వెనక్కు తగ్గుతున్నట్టు తెలిపింది. లెబనాన్‌లో హెజ్బొల్లా కార్యాలయాలను లక్ష్యం చేసుకుంటామని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇరాన్ పూర్తిగా సాయుధ రివల్యూషనరీ గార్డ్ (ఐఆర్‌జీసీ) విభాగం చెప్పుచేతల్లోకి వెళ్లిన ట్టు వార్తలొస్తున్నాయి. అధ్యక్షుడి నిర్ణయాలు, నియామకాలను పక్కన పెట్టి ప్రభుత్వంపై ఐఆర్‌జీసీయే పూర్తిస్థాయిలో పెత్తనం చేస్తోందని ఇరాన్ ఇంటర్నేషనల్ వార్తా సంస్థ పేర్కొంది.

## 1100 కోట్లు గంగలో పోసినట్టేనా..?

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ఐదు కీలక టవర్ల నిర్మాణ వ్యయంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ పేరుతో రూ. 1,100 కోట్లు ఖర్చు చేసి, ఇప్పుడు వాటిని పక్కన పెట్టి మళ్ళీ కొత్త నిర్మాణాల పేరుతో అంచనాలను భారీగా పెంచి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తాత్కాలిక భవనాల కోసం ఖర్చు చేసిన ఆ నిధులన్నీ ఇప్పుడు గంగలో పోసినట్టేనని ఆయన మండిపడ్డారు. రాజధానిలో నిర్మిస్తున్న ఐదు టవర్ల వ్యయంపై జగన్ గణాంకాలతో సహా విరుచుకుపడ్డారు. మొదట ఈ టవర్లకు రూ. 4,354 కోట్లకు కాంట్రాక్టులు ఇస్తే, మళ్ళీ ఏసీలు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వంటి పనుల కోసం అదనంగా రూ. 2,316 కోట్లకు టెండర్లు పిలుస్తున్నారని, వీటికి తోడు డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కోసం మరో రూ. 1,053 కోట్లు కేటాయించారని తెలిపారు. మొత్తం 52.20 లక్షల చదరపు అడుగుల వైశాల్యానికి గాను, ఒక్కో స్క్వేర్ ఫీట్‌కు సగటున రూ. 14,795 ఖర్చవుతోందని, హైదరాబాద్ లేదా బెంగళూరు వంటి నగరాల్లో అత్యుత్తమ నిర్మాణాలకే రూ. 4,500 కంటే ఎక్కువ ఖర్చు కాదని ఆయన గుర్తు చేశారు. ఉచిత ఇసుక వంటి మినహాయింపులు ఉన్నప్పటికీ ఇంత భారీ రేట్లు ఉండటం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు. అమరావతి ఖర్చు ఎంత విపరీతంగా ఉందో చెప్పడానికి జగన్ కొన్ని జాతీయ స్థాయి ఉదాహరణలను ఉటంకించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన అత్యాధునిక సెక్రటేరియట్ భవనానికి కేవలం రూ. 615 కోట్లు మాత్రమే ఖర్చయ్యిందని, అలాగే దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్మించిన ప్రతిష్టాత్మక కొత్త పార్లమెంట్ భవనం వ్యయం కూడా కేవలం రూ. 970 కోట్లు మాత్రమేనని ఆయన వివరించారు. ఒకవైపు పార్లమెంట్ , పొరుగు రాష్ట్ర సెక్రటేరియట్ వెయ్యి కోట్ల లోపు పూర్తవుతుంటే, ఏపీలో మాత్రం ఐదు టవర్లకే వేల కోట్లు ఖర్చు చేయడం వెనుక ఉన్న మర్మమేమిటని జగన్ ప్రశ్నించారు. ఈ అంకెల గారడీపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



## వారిద్దరినీ ఓడిస్తేనే కేరళకు మంచి రోజులు

భావాలొక్కటేనని, ఎల్డీఎఫ్ బీజేపీ మధ్య ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న రేవంత్ రెడ్డి కేరళలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్రివేంద్రం, నేమం, భరతన్నూర్, అలెప్పీ, కాయకుళం నియోజకవర్గాల్లో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ కేరళ సీఎం పినరయి విజయన్‌ను ప్రధాని మోదీతో పోల్చారు. ప్రధాని మోదీకి, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదని, విజయన్ ద్వారా కేరళ భవిష్యత్తును అపహరించాలని మోదీ చూస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను కేరళలోకి రానీయకుండా లక్ష్మణ రేఖ గీసింది యూడీఎఫ్ మాత్రమేనని అన్నా రు. కేరళ ప్రజలు బీజేపీ, ఎల్డీఎఫ్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎవరినైనా బీజేపీ ప్రభుత్వం ఈడీ, సీబీఐతో వేధిస్తుందని, విజయన్‌సర్కారుపై ఈగ కూడా వాలనీయదని ఆరోపించారు. కేరళ సమగ్రాభివృద్ధి యూడీఎఫ్ లక్ష్యమన్నారు.

### మలయాళంలో పలకరింపు

గత పన్నెండేళ్లుగా ఢిల్లీలో... పదేళ్లుగా కేరళలో పరిస్థితులు పూర్తిగా దిగజారాయని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో మోదీ, కేరళలో విజయన్ డబుల్ ఫెయిల్యూర్‌గా నిలిచారని ధ్వజమెత్తారు. ఇరువురి సిద్ధాంతాలు వేరైనా వైఫల్యాలు మాత్రం ఒకేలా ఉన్నాయని మండిపడ్డారు. నిరుద్యోగంతో ఇక్కడి యువత ఇబ్బంది పడుతోందని, అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. సోనియా గాంధీ దత్తత తీసుకున్న తెలంగాణ అభివృద్ధి మార్గంలో పయనిస్తోందని.. కేరళ కూడా అలానే ముందుకు వెళ్లాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. కేరళ అభివృద్ధికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వం వహిస్తారని, వారిద్దరూ కేరళ కుటుంబ సభ్యుల్లా మారారని తెలిపారు. ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్ ఓ సినిమాలో చెప్పిన 'నీ పో మోనే.. దినేశా..' తరహాలో 'నీ పో మోనే విజయన్, యువర్ టైమ్ ఈజ్ ఓవర్' (విజయన్ నీ సమయం అయిపోయింది.. వెళ్లిపో) అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. రేవంత్ మలయాళంలో పలకరించడంతో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. రాత్రికి ఎర్నాకులంలో బస చేసిన రేవంత్ గురువారం కూడా కేరళ ప్రచారంలో పాల్గొననున్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా రేవంత్‌తో కలిసి రోడ్‌షోలకు హాజరయ్యారు. కేరళ సీఎం, మార్క్సిస్టు నేత పినరయి విజయన్‌ను ఉద్దేశించి రేవంత్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షంగా ఉన్న సీపీఐ తప్పుపట్టింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా విధానాలపై రేవంత్ విమర్శలు చేయొచ్చు కానీ, వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సరైంది కాదని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆక్షేపించారు.

## అస్సాంలో మూడోసారి.. మేమే!

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించారు. ధెమా జీ జిల్లాలోని గోగాముఖ్, బిశ్వనాథ్ జిల్లాలోని బెహాలీలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించారు. మెజార్టీ ప్రజల ను మైనార్టిలుగా మార్చేసి, చొరబాటుదార్లను శాశ్వతంగా ఓటుబ్యాంకుగా మార్చుకోవడమే కాంగ్రెస్ అసలు లక్ష్యమని ధ్వజమెత్తారు. 2014లో బీజేపీ అధికారంలోకి రాకముందు చొరబాటుదార్ల కోసం కేంద్రంలో చట్టం తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రయత్నించిందని గుర్తుచేశారు. ఆ పార్టీ కుతంత్రాలను ఎన్డీయే అడ్డుకుందని వెల్లడించారు. ఇప్పుడు కూడా చొరబాటుదార్లను కాపాడుతామంటూ కాంగ్రెస్ నాయకులు బహిరంగంగానే చెబుతున్నారని విమర్శించారు. దేశ విభజన సమయంలో ముస్లిం లీగ్ చేసినట్టుగానే నేడు కాంగ్రెస్ సైతం సమాజాన్ని ముక్కలు చేయాలని చూస్తోందని ఆరోపించారు.

"ఓట్ల ఏకీకరణపై బీజేపీకి విశ్వాసం లేదు. మేము నమ్మే సూత్రం సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ మాత్రమే. అభివృద్ధికి, సాంస్కృతిక వారసత్వానికి ఓటు వేయాలి. అస్సాంను మరింత అభివృద్ధి చేసే బాధ్యత మాదే. రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించబోతున్నాం. ప్రజల ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో నెగ్గి వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. కాంగ్రెస్ యువరాజు(రాహుల్ గాంధీ)కి వందోసారి కూడా ఓటమి తప్పదు. ơయువతకు మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా బీజేపీ మేనిఫెస్టో రూపొందించాం. అస్సాంలో ఎన్నో వనరులు ఉన్నప్పటికీ గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వాటిని ఉపయోగించుకోలేదు. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెట్టలేదు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది.





## వినియోగ దారులు మన్ననలు పొందాలి....జొన్నలగడ్డ

**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 1:** వినియోగదారుల మన్ననలు పొందే విధంగా వ్యాపార సంస్థలను నిర్వహించాలని టీడీపీ నాయకులు, మలకపల్లి సోసైటీ అధ్యక్షులు జొన్నలుగడ్డ సుబ్బరాయ చౌదరి అన్నారు. తాళ్లపూడి లో వేగేశ్వర పురం కు చెందిన యువకుడు నూతనంగా చేపట్టిన మెడికల్ షాప్ ప్రారంభోత్సవానికి ఆయన విచ్చేసారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు. చౌదరి తో పాటు ప్రముఖులు స్థానిక నాయకులు కోటారు వెంకట్రావు, సిద్దా దుర్గారావు, యనమదల సుబ్రహ్మణ్యం, నామన పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సి ఐ టి యు ఆధ్వర్యంలో బ్లాక్ డే

**కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తిరస్కరిస్తూ నిరసన**

**కార్మిక చట్టాలు అమలు కోసం రాజీలేని పోరాటాలకు సిద్ధం సిఐటియు**




**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 1:** కార్మికులకు ఎటువంటి ప్రయోజనం లేని కార్మికులకు పూర్తిగా నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి ఏకపక్షంగా అమలు చేస్తున్న తరుణంలో ఏప్రిల్ ఒకటో తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు బ్లాక్ డే గా నిర్వహించాలని ఇచ్చిన పిలుపుమేరకు తాళ్లపూడి మెయిన్ రోడ్ లో బుధవారం ఉదయం సిఐటియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లేకార్డ్ లుప్రదర్శిస్తూ కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర బాబు మాట్లాడుతూ తక్షణం కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని, 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చడం కోసం 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచారని ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లు పనిచేస్తున్న కార్మికులపై భారాన్ని పెంచి నిరుద్యోగ సమస్యలను పెంచుతుందన్నారు. కార్మిక హక్కులను నిరాకరించే లేబర్ కోడ్ లు రద్దయ్యేవరకు పోరాటం ఆగదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక రైస్ మిల్ నాయకులు మైరెడ్డి శేషు, అక్క బత్తుల వరప్రసాద్, గోలీ సుబ్రహ్మణ్యం, యు.నరసింహ మూర్తి నాయకత్వం వహించారు కార్మికులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికను ప్రారంభోత్సవం చేసిన ఎంపీపీ, సర్పంచ్..

**పంచాయతీ అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర అభినందనీయం..ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి..**



**పోలవరం ఏప్రిల్ 1( వజ్ర భారతి):** పోలవరం మండలం కొత్త పట్టిసీమ గ్రామం అఖండ గోదావరి నది తీరాన సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన హిందూ స్మశాన వాటికను పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పోలవరం మండలం పరిసర గ్రామాలలో స్మశాన వాటిక లేక వర్షాకాలంలో దహన సంస్కారాలకు ఎన్నో ఇబ్బందులు పడ్డారని సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ చొరవతో ఎంపీపీ నిధుల నుండి నిర్మించిన స్మశాన వాటికను నేటి నుండి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. సర్పంచ్ ఐదు సంవత్సరాల పదవీకాలంలో కొత్త పట్టిసీమను ఎంతో అభివృద్ధి చేశారని అభినందించారు.అనంతరం సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ మాట్లాడుతూ పోలవరం ఎంపీపీ ,ఎంపీటీసీ,, పార్టీలకు అతీతంగా ప్రజలు, నాయకులు సహకారంతో తమ పదవీకాలంలో తమ బాధ్యతగా పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని,హిందూ స్మశాన వాటికను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడం తమ అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ స్మశాన వాటికలో దహన సంస్కారాలకు కావలసిన కట్టెలను ఫారెస్ట్ అధికారుల సహకారంతో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. స్మశాన వాటిక నిర్మాణానికి, పంచాయతీ అభివృద్ధికిసహకరించిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్, ఎంపిటిసి వలవల వరలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు, డోకల నాగేశ్వరరావు, వలవల బాలాజీ, బాలకుర్తి రామారావు,బాలకుర్తి పరమేశ్వరరావు, రొంగల సుబ్బారావు, రొంగల సూర్యారావు, డోకల నాగేశ్వరరావు, తోట సూర్యనారాయణ, గూడపాటి పుల్లారావు, వలవల సత్యనారాయణ, వలవల బాలాజీ ,వీరపరాజుధర్మరాజు,బోడపాటి అబ్బులు ,పుట్టుపు ఏడుకొండలు,గంటా వెంకట్రావు,నాగిరెడ్డి నరష్, కెల్ల వెంకన్న, మజ్జి రాజారావు, బూసురోతు చిట్టిబాబు,మజ్జి సూరిబాబు,సందక శేఖర్, కడియం భద్రం, తోట సత్యనారాయణ, లంక గురునాయుడు,లంక నారాయుడు, డోకల బంగారయ్య, నాగిరెడ్డి రాముడు, లక్ష్మయ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.







## రూ. 450 కోట్లతో గ్రామాల్లో

# వివిధ అభివృద్ధి పనులు

## తేతలి లక్ష్మీనారాయణ పురం గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం



**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 01:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి పనులతో పల్లె పండుగ నెలకొందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి, సంక్షేమం ఊపందుకుందని చెప్పారు. ఇప్పటివరకు రూ. 450 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. తణుకు మండలం తేతలి, అత్తిలి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామాల్లో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. తేతలి గ్రామంలో దీర్ఘకాలికంగా ఉన్న కుమ్మర్లదిబ్బ దారి మార్గానికి సంబంధించి శాశ్వతమైన పరిష్కారం కల్పించామన్నారు. గతంలో రోడ్డు సౌదుపాయం లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో దారి మార్గాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి స్థానికులకు అండగా కూటమి నాయకులు నిలబడ్డారని తెలిపారు. పురాతనమైన శివాలయం ప్రాంగణంలో క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి విశ్రాంతి భవనం నిర్మాణం ప్రారంభోత్సవం చేసుకోవడం సంతోషం అన్నారు. రాజేశ్వరి కాలనీలో సిమెంటు రోడ్లు నిర్మాణాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. అదేవిధంగా లక్ష్మీనారాయణ పురం గ్రామంలో రూ. 68 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంకు నిర్మాణంతో పాటు ఇంటింటికి తాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నట్లు తెలిపారు. రూ. 33 లక్షల వ్యయంతో లక్ష్మీనారాయణపురం నుంచి చలివేంద్రచెరువు గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణం పూర్తి చేసుకున్నామని చెప్పారు. లక్ష్మీనారాయణపురం స్మశాన వాటికకు సంబంధించి రూ. 14 లక్షలతో ఎన్ ఆర్ జీఎస్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా వివిధ నిధుల ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 450 కోట్లు పైగా వివిధ పథకాల్లో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి చేపట్టినట్లు పేర్కొన్నారు. తేతలి గ్రామ అభివృద్ధికి సర్పంచ్ సరెళ్ల క్రాంతిప్రియ చేసిన సేవలను ఎమ్మెల్యే రాధాకృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పి.నాగేశ్వరరావు, సరెళ్ల క్రాంతిప్రియ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవిటంలో పింఛన్లు పంపిణీ చేసిన ఆచంట ఎమ్మెల్యే పీతాని, జిల్లా కలెక్టర్ నాగరాణి



**పోడూరు వజ్ర భారతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 1:** పోడూరు మండలం కవిటంలో సచివాలయం వద్ద గ్రామంలోని లబ్ధిదారులకు వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లను ఆచంట ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉండటానికి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పెంచి అందజేస్తున్నదని అన్నారు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేత్రత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సుపరిపాలనను ప్రజలు చూస్తున్నారన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారని అన్నారు. మంచి ప్రభుత్వం పాలన ఎలా ఉంటుందో చూస్తున్న ప్రజలు కూటమి ప్రభుత్వం మరలా మరలా రావాలని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రపంచంలో కొన్ని దేశాలు యుద్ధ సంక్షోభంలో చిక్కుకున్న తరుణంలో మన దేశంలో గ్యాస్ కొరత లేకుండా, పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. కవిటంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రోత్సాహంతో శివాలయం రాతి కట్టడంతో నిర్మాణం జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో ఆచంట నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, రహదారుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతున్నద న్నారు. ఆచంట నియోజకవర్గం అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తమ వంతు చేయూత నిస్తున్నారన్నారు. గతంలో వైసీపీ నాయకుల మాటలు విని మోసపోయి వైసీపీని గెలిపించినందున రాష్ట్రం అభివృద్ధి సాధించాల్సింది పోయి 25 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందన్నారు. రాజధానిని ఎక్కడ నిర్మించాలో తెలియని గత ప్రభుత్వం మూడు రాజధానులంటూ ప్రజలను అయోమయానికి గురి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతిని రాజధానిగా నిర్ణయించడమే కాకుండా ఈ మేరకు చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపడం జరిగిందన్నారు ఇటువంటి మంచి కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలిచి మరలా మరలా విజయం చేకూర్చాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కోరారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లబ్దిదారులకు ఉపయోగపడేటందుకు ప్రభుత్వము ప్రతినెల 1వ తేదీన వృద్ధాప్య వితంతు వికలాంగ పింఛన్లను నేరుగా ఇంటివద్ద అందజేస్తున్నదన్నారు. ఒకటవ తారీకు శెలవు రోజు అయిన ఎడల అంతకు ముందు రోజునే పింఛన్లు అందించడం జరుగుతున్నదని తెలిపారు. పింఛన్ సొమ్మును లబ్ధిదారులు తమ అవసరాలకు వినియోగించుకోవాలన్నారు. లబ్ధిదారుని పింఛను సొమ్మును కుటుంబ సభ్యులు ఎవరూ ఆశించవద్దని కలెక్టర్ నాగరాణి సూచించారు ఎంపీపీ సబ్బితి సుమంగళి ఆర్డిఓ దాసిరాజు తహసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ ఆచంట నియోజకవర్గం టిడిపి పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు సోమేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గుడిమెట్ల నరేంద్ర రెడ్డి కూటమి నాయకులు మేడపాటి గంగాధర రెడ్డి కర్రి శ్రీనివాస్ రెడ్డి దొమ్మేటి పురుషోత్తం పంచాయతీ కార్యదర్శి పి శ్రీనివాసరావు స్థానిక నాయకులు వివిద శాఖల అధికారులు. సచివాలయ సిబ్బంది ఈ కథలో పాల్గొన్నారు.





## ఘనంగా యుజిన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 1:** సెంట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా నూతన వేదిక, మరియు గ్రంథాలయమును ఫాదర్ ఆరోగ్య సామి ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ఫాదర్ బెంజిమెన్ కౌన్సిలర్ ఆఫ్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. అతిథులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఆరోన్, ప్రిన్సిపల్ ఫాదర్ జాన్ బ్రిట్టో, కరెస్పాండెంట్ ఫాదర్ కిషోర్ వార్షిక నివేదికను చదివి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు తల్లితండ్రులను ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ సభ్యులు కు మంత్రి లోకేష్ అభినందనలు

**ఉండ్రాజవరం, వజ్రభారతి, ఏప్రిల్ 1 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామం జనసేన నుండి వసంతవాడ ఫణీంద్రకుమార్ నియమితుడు అయ్యాడు. విజయవాడ బిసి భవనం లో మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం అమరావతి రాజధాని లో మంత్రి నారా లోకేష్ కొత్తగా బాధ్యతలు తీసుకున్న కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను అభినందించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ను గౌరవ ప్రధంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేయడం సంతోషం గా ఉందని, జనసేన నుండి ఒక కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్ కు, పార్టీ పెద్దలకు, కూటమి నేతలకు ఫణింద్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.

## 35 వ వార్డు వైఎస్ ఆర్ సీపీ ముఖ్య నాయకులు జనసేన పార్టీలో చేరిక





**వజ్ర భారతి, విశాఖ ప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 01:** ఈ రోజు జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో 35 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు లెంక త్రినాథ్ మరియు కడవల రఘు ఆధ్వర్యంలో 35వ వార్డు వైఎస్ ఆర్ సీపీ యూత్ అధ్యక్షులు గండిబోయిన చిన్న మరియు చిన్న ప్రధాన అనుచర ఘనం 50 మంది యువకులు జనసేనపార్టీలోకి చేరారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు,ఆశయాలకు అనుగుణంగా, వంశీ కృష్ణ శ్రీనివాస్ విశాఖ దక్షిణ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై 35వ వార్డులో కళు ్లపాకలు ఏరియా కు చెందిన కిరణ్, నవీన్, నాగ్, గణేష్, కొబ్బరితోట అరుణ్, రాంబాబు, బి. వాసు, ఖానా భాయ్, సురేష్, రాజుతో సహా అధిక సంఖ్యలో యువకులు జనసేన పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ 35వ వార్డులో జనసేన నాయకత్వం బలంగా ఉందని,నాయకత్వం బలంగా ఉన్న దగ్గరే ఎక్కువ అభివృద్ధి పనులు జరుగుతాయని తద్వారా ప్రజలు ఆకర్షితులవుతున్నారని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించమని నాకు ఎప్పుడూ చెబుతూ ఉంటారని ,మీకు ఏ ఒక్క కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన 35వ వార్డు ఇంచార్జ్ కోసూరి శ్రీనివాస్, మహిళా నాయకురాలు రూప, అరుణ, ముఖ్య నాయకులు బెహరా అశోక్, గాజుల శ్రీను, ఇల్లాపు శ్రీను, సత్తిబాబు, బొందల శ్రీను, కనకరాజు మరియు జనసైనికులు వీరామహిళలు పాల్గొన్నారు.

## యల్లారమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

### ఘనంగా జరుగుతున్న జాతర మహోత్సవాలు

### ఎమ్మెల్యే దంపతులకు వేదపండితుల ఆశీర్వచనాలు

**తణుకు, వజ్రభారతి, 4:** తణుకు మండలం మండపాక గ్రామంలో వేంచేసిన శ్రీ చక్రరాజ సహిత శ్రీ యల్లారమ్మ అమ్మవారి వసంతోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మార్చి 19 నుంచి ఈనెల 02 వరకు జరిగే వసంతోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి జాతర మహోత్సవం అత్యంత వైభవగా సాగింది. ఈ సందర్భంగా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, కృష్ణతులసి దంపతులు బుధవారం యల్లారమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు ఎమ్మెల్యే రాధాకృష్ణ దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య వేద పండితులు ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేనేతల జీవితాల్లో "కూటమి" కొత్త వెలుగులు





### నేతన్నలకు విద్యుత్తు రాయితీ కల్పించిన ప్రభుత్వం

### నియోజకవర్గంలో 116 మందికి చేకూరనున్న లబ్ది

### వేల్పూరులో పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 1:** నేతన్నల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. తణుకు మండలం వేల్పూరు గ్రామంలో చేనేత కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యుత్ రాయితీ పథకాన్ని ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. సాధారణ మగ్గాలు వినియోగించే చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలు వినియోగిస్తున్న వారికి 500 యూనిట్లు చొప్పున ఉచిత విద్యుత్తు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల వృత్తులు చేసుకునే వారికి వారి జీవన విధానం మెరుగుపరిచే విధంగా అనేక హామీలు ఇచ్చి ఆ హామీలను దశలవారీగా ప్రతి వర్గానికి అమలు చేసే విధంగా ముందుకు వెళుతుందని చెప్పారు. అందులో భాగంగానే చేనేతలకు ఉచిత విద్యుత్తు పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. తణుకు నియోజవర్గంలో 116 మంది లబ్ధిదారులకు ఉచిత విద్యుత్తు అందించే విధంగా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా దాదాపు లక్ష మంది లబ్ధిదారులకు పైగా ప్రయోజనం పొందే విధంగా ప్రతి ఏడాది రూ. 150 కోట్లు ఇందుకు ప్రభుత్వం ఖర్చు పెడుతోందని అన్నారు. విద్యుత్తు బిల్లుల భారం తగ్గించి చేనేత కార్మికుల ఆదాయం పెంచే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం సైతం చేనేతకు చేయూతనిస్తూ ఆప్కో సంస్థ నుంచి ఎన్నో రాయితీలు కల్పిస్తూ మంగళగిరి చేనేత వస్త్రాలకు అంతర్జాతీయ గుర్తింపు కల్పించే విధంగా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రలో చేనేతలకు ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ. 3.80 కోట్లతో మంచిలి- కంచుమర్రు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 01:** రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లు నిర్మాణపై దృష్టి సారించి ఇప్పటివరకు సుమారు రూ. 8 వేల కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. అత్తిలి మండలం మంచిలి నుంచి కోరుకొల్లు వరకు సుమారు రూ. 3.80 కోట్లు వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే రాధాకృష్ణ శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేసారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. మంచిలి నుంచి కంచుమర్రు, స్కిన్నెర పురం, చలివేంద్రచెరువు, కోరుకొల్లు గ్రామ ప్రజలకు ఈ రోడ్డు నిర్మాణం ద్వారా ఉపశమనం కలుగుతుందన్నారు. తణుకు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20 నెలల కాలంలోనే ఆర్ అండ్ బి రోడ్లు దాదాపు 70 శాతం నిర్మాణం చేసుకున్నినామని చెప్పారు. రాబోయే రోజుల్లో 100 శాతం నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో అనేక రోడ్లు పూర్తి నిర్లక్ష్యం చేసి వైసీపీ నేతలు విధ్వంసానికి పాల్పడ్డారని గుర్తు చేశారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, గ్రామీణ రోడ్లు నిర్మాణాలను పూర్తిచేసే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని చెప్పారు. పెట్టుబడులు తీసుకురావడంలో పరుగులు పెడుతూ ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని చెప్పారు. చంద్రబాబు నాయుడు బ్రాండ్ సిబిఎన్ అనే మూడు అక్షరాలతో పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే రాధాకృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీని బలోపేతం చేస్తూనే మహాలక్ష్మి పథకం అమలు

### మహాలక్ష్మి పథకంలో భాగంగా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు

### సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్






సత్తుపల్లి ఏప్రిల్ 1 (వజ్ర భారతి) సత్తుపల్లి డిపోలో మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళా ప్రయాణికుల మధ్య సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం' మహిళా సాధికారతకు ఎంతో ఉపయోగకరంగా మారిందని, ఆర్టీసీని బలోపేతం చేస్తూనే పథకం అమలు చేస్తోందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో రూ.10వేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా అయిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేయడంతో ఈ చారిత్రాత్మక మైలురాయి సాధ్యమైందని, ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా మణులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళల కోసం మహాలక్ష్మి పథకం ప్రారంభించామని, దీంట్లో భాగంగా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించామని గుర్తు చేశారు. ఆర్టీసీని బలోపేతం చేయటానికి చర్యలు తీసుకుంటూనే, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి ఉచిత ప్రయాణ మొత్తాన్ని ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలకు ఉచిత ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతోందని, బస్సు చార్జీలలో మిగిలిన మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకునే వెసులుబాటు కలిగిందన్నారు. మహి ళా సాధికారతలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు. తెలంగాణలో కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందనన్నారు.ఉచిత ప్రయాణంతో మహిళలకు డబ్బులు మిగులుతున్నా యన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందన్నారు. అనంతరం ఉచిత బస్సు పథకం తమకు ఏ విధంగా సహాయపడుతుందనే విషయాన్ని పలువురు మహిళా ప్రయాణికులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికులతో కలిసి ఆమె భారీ కేక్ కట్ చేసి వివిధ రోడ్లలో సుదీర్ఘకాలంగా ప్రయాణిస్తున్న మహిళామ్మృతులను ఆమె ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ఎండి రెహానా కమల్ పాషా, కౌన్సిలర్లు విరివాడ అపర్ణ, ఎండీ.నసీమా షరీఫ్, ఉప్పు నాగమణి, మట్టా దేవమణి, నాయకులు గాదె చెన్నారావు,ఆర్టీసీ సత్తుపల్లి డిఎం గురిజాల లక్ష్మీనారాయణ, మెకానికల్ ఇంజనీర్ సిలివేరు సాహితీ, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి,ఏడీసీలు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యం -- పంచాయతీ నిర్లక్ష్యంపై కాలనీవాసుల ఆగ్రహం

**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఏప్రిల్, 01:-** కాకినాడ జిల్లా జగ్గంపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పారిశుధ్య పరిస్థితులు దారుణంగా మారాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు పడితే ఇళ్ల ముందు మురుగు నీరు నిలిచిపోతుందని, కాలువలు చెత్తతో నిండిపోయి నీరు సరిగా పారడంలేదని తెలిపారు. ఈ సమస్యపై పలు మార్లు పంచాయతీ అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దోమల బెడద తీవ్రంగా ఉందని, దోమల మందు పిచికారీ చేయాలని పలుమార్లు కోరినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.





## సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావుకు ఘన సన్మానం

జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఏప్రిల్, 01:- జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామ సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిరెడ్డి నాగేశ్వరరావు సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. గ్రామంలో డ్రెయినేజీ నిర్మాణం, మంచినీటి సౌకర్యాల విస్తరణ, చెరువు గట్టు వద్ద మొక్కలు నాటడం, కాలనీల్లో బోర్‌వెల్ ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే జగనన్న కాలనీకి స్థలాలు కేటాయించి 275 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కారం చూపిన నాయకుడిగా నాగేశ్వరరావును అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మణుగుల పెద్దకాపు, చల్లా కృష్ణ, నర్సీ కృష్ణార్జున, నకిరెడ్డి పెద్దకాపు, నకిరెడ్డి శివ, గూడుపు నాగేశ్వరరావు, అడపా గంగాధర్‌రావు, నాగిరెడ్డి నాగరాజు, వార్డు సభ్యులు మందపల్లి రాఘవ, అడపా పెంటయ్య, నకిరెడ్డి బాబు, నకిరెడ్డి మంగ, నకిరెడ్డి వెంకటలక్ష్మి, దుంగా వెంకన్న, యాల శివకుమార్, యాల శివ, నకిరెడ్డి కాటయ్య తదితరులు, అంగన్‌వాడీ, ఆరోగ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం



**తాళ్లపూడి, వజ్ర భారతి ఏప్రిల్ 1:** తాళ్లపూడిలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం జరిగిన అయ్యప్ప జన్మ దినోత్సవం సందర్భంగా స్వామి వారిని టీడీపీ నాయకులు జోన్నల గడ్డ చౌదరి బృందం దర్శించుకున్నారు. అయ్యప్ప భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింహాద్రి జనార్దన్ రావు ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టగా, ఇటీవల బేకరీ ప్రసాద్ కొత్తగా చేయించిన రథంపై స్వామివారిని ఊరేగిస్తూ గోధావరి నదికి చక్ర తీర్థంకై తీసుకు వెళ్లారు. ఊరేగింపు ప్రారంభంలో భక్తులు మధ్య ఊరేగింపు పాత పల్లకి పైనా, కొత్త రథం పైనా అనే విషయంపై తర్జనబర్జన పడ్డారు. ఈ సంఘటన గురించి ఉత్సవ కమిటీ తీవ్రంగా చర్చించుకున్నారు. కందుకూరి భాస్కరరావు బ్రహ్మత్వంలో సుబ్రహ్మణ్య శర్మ, పరస రత్నజి, రవిలు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు ఘనంగా జరిగాయి. ఆనంతరం భారీగా అన్నదానం చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## అమరావతి అంశంపై మాజీ సీఎం వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి (వజ్రభారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్01:** లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించడం ఆశ్చర్యకరమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు. పారదర్శకంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్న అమరావతి పై అనవసర విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణంపై భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఏవైనా అనుమానాలు ఉంటే అసెంబ్లీలో చర్చించాల్సింది పోయి బయట ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని సూచించారు. అసెంబ్లీలోకి రాకుండా బయట ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. రాష్ట్రానికి రాజధాని అనే భావన రాజ్యాంగంలో లేదని చెప్పడం, మరోవైపు మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడం పరస్పర విరుద్ధమని ఆయన విమర్శించారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి కొత్త పేర్లతో సూచనలు చేయడం అసంబద్ధమని అన్నారు. జగన్ వ్యవహారం చూస్తుంటే బాధ్యత లేకుండా మాట్లాడుతున్నట్లు అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. పంచాయతీరాజ్ శాఖకు జాతీయ స్థాయిలో వచ్చిన అవార్డులు కనిపించకపోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అడవి తల్లి బాట వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రెస్‌మిట్లు తర్వాత రాష్ట్రాన్ని వదిలి వెళ్లే నాయకులు అభివృద్ధిపై మాట్లాడడం సమంజసం కాదని విమర్శించారు. అమరావతి అభివృద్ధి వేగం పెరుగుతుండటంతో కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారని, పెట్టుబడిదారుల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.మూడు ప్రాంతాల పేరుతో మళ్లీ రాజకీయ నాటకాలు మొదలుపెట్టడం రాష్ట్రానికి మంచిది కాదని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు గుర్తిస్తున్నారని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.

# సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద పీట

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండ అమలు చేశాం

### సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశాం

### చేనేత కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్

పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 01:-పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ తో పాటు,చేనేత కార్మికులకు 200 యూనిట్లు వరకు,పవర్ లూమ్ కార్మికులకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు లబ్ధిదారులకు రాష్ట్ర రెవిన్యూ,జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,ఆర్డిఓ సువర్ణ చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ లతోపాటు,చేనేత కార్మికులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అనగానే సత్య ప్రసాద్ మాట్లాడుతూ....రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేసిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93,000 మంది చేనేత కార్మిక కుటుంబాలకు,1148 మందికి పవర్లూమ్ యూనిట్లు,అభ్యర్థి పొందుతున్న కార్మికులకు సుమారు 150 కోట్ల కేటాయించి, నూతన ఆర్థిక భరోసా కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. అందులో భాగంగా సత్య సాయి జిల్లాలో తొమ్మిది వేలకు పైగా ఉన్న ఇలాంటి కార్మికులకు,ఉచిత విద్యుత్తు రాయితీ వర్తించే విధంగా చేనేత కార్మికులను ఆదుకుంటుందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 215 మంది చేనేత కార్మికులకు,07 మంది పవర్ లూమ్ ఉన్న వారికి వీటిని వర్తింపజేస్తున్నట్లు తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ ఇలాంటి సంక్షేమ పథకాలు



కానీ,ఎలాంటి అభివృద్ధి కూడా రాష్ట్రంలో అమలు కాలేద న్నారు. వైసిపి హయాంలో అంతా విధ్వంసం ఆర్థిక దోపిడీ దౌర్జన్యం తప్పితే అభివృద్ధి శూన్యమన్నారు. అమరావతి రాజధాని పై జగన్ మనకస్థితి బాగలేక రోజుకు పూటకోగా మాట మాట్లాడుతున్నారని విమర్శించారు.అందుకే గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని,ఆ కసి ప్రజలపై చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు.అనంతరం పుట్టపర్తి రైల్వే స్టేషన్ ఎదురుగా కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన, ప్రభుత్వ రెవెన్యూ భవనాన్ని మంత్రి అనగానే సత్యప్రసాద్, సవితమ్మ,సత్య కుమార్ యాదవ్ తో పాటు ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెస్ రాజు కందికుంట వెంకటప్రసాద్,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,జేసి మంత్రి మౌర్య భరద్వాజ్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టీ సి వరుణ్,ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి యువ నాయకులు రామారావు,లక్ష్మీపతి,గంగాధర్ నాయుడు,ఊరు వాకిలి సురేష్ ,సురేష్ చౌదరి,కూటమి పార్టీల నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, డైరెక్టర్లు కాలే నాయక్,బంగారు కృష్ణమూర్తి,వల్లపు సోమశేఖర్ శ్రీనివాస్ నాయక్,టీడీపీ కన్వీనర్లు బోయ రామాంజనేయులు, శెట్టివారి జయచంద్ర,విజయ్ కుమార్,మల్లి రెడ్డి,గోపాల్ రెడ్డి మైలేజ్ శంకర్,ప్రజాప్రతినిధులు శ్రీరామ్ రెడ్డి,పుల్లప్ప ఇతర ప్రజా ప్రతినిధులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు పట్టణంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాఅభియాన్ కార్యక్రమాలు,,

**గొల్లప్రోలు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్,01:-** పట్టణంలో, బిజెపి పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో,బిజెపి కార్యాలయం మేడపైన బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు, పండిట్ దీన్ దయాలో ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమం జరిగినది.కార్యక్రమంలో భాగంగా, మొదట కాలాంశం బిజెపి పార్టీ 46 సంవత్సరాల చరిత్ర అధ్యక్షులుగా,మలిరెడి నారాయణరావు, వక్తగా బిజెపి సీనియర్ నాయకులు దాట్ల సూర్యనారాయణరాజు మాట్లాడారు..రెండవ కాలాంశం పార్టీ బలోపేతం, పార్టీ కార్యాచరణ గురించి, ప్రజలతో మమేకం, బూత్ వరకు విస్తరణ, రాబోవు ఎన్నికలకు సంసిద్ధత వంటి పలు అంశాలపై కార్యకర్తలు నాయకులకు దశ నిర్దేశం గురించి,అధ్యక్షులుగా పడాల శ్రీను,వక్తగా సీనియర్ బిజెపి నాయకులు గండి కొండలరావు మాట్లాడారు.మూడవ కాలాంశం ప్రత్యేక సమగ్ర (ఎస్ ఐ ఆర్) సవరణ గురించి, అధ్యక్షులుగా కర్రీ సత్యనారాయణ, వక్తగా సైతన సత్యకుమారి మాట్లాడారు. నాలుగవ కాలాంశం సోషల్ మీడియా గురించి, అధ్యక్షులుగా బుర్రా సీతారామాంజనేయ, వక్తగా అడబాల వీర మోహన్ రావు మాట్లాడారు.



ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పోసిన సత్యనారాయణ,కడియాల రామ్ మోహన్ ,గ్రంది పడాల పరదేశి ,పేరావత్తులు నాగలక్ష్మి,ప్రధాన కార్యదర్శులు చీపూరి భాస్కరరావు, ఆదుమళ్ళ కళ్యాణ్, ఉపాధ్యక్షులు మేడసాని కామరాజు బోడకర్తి వెంకటరమణ, కోశాధికారి పెద్దిశెట్టి మహేష్,ఓబీసీ నాయకులు వియ్యపు రాములు, తంగెళ్ళ బాబురావు, కొత్తెం నాగేశ్వరరావు,గారపాటి సత్తిబాబు, ఎస్ మోర్చా నాయకులు, ముదదా మోర్తమ్మ, మహిళా మోర్చా అధ్యక్షులు నరలశెట్టి మంగాదేవి ఈపు వెంకటరమణ,పోతుల వీరస్వామి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## అరుణ్ సామ్యూల్ బర్త్‌డే వేడుకల్లో -- ముఖ్య అతిథిగా మురళీకృష్ణం రాజు

**ప్రత్తిపాడువజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 01:-** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో అంబటి అప్పజీ మనవడు అరుణ్ సామ్యూల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు ఆరోగ్యంగా, ఆనందంగా ఎదిగి కుటుంబానికి, సమాజానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంబటి కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకుంటూ, జన్మదిన వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, తూపాటి బాబ్జి , దాడి పుత్రయ్య , రాపా అప్పన్న , అంబటి గణేష్ , అంబటి రవి సగేంద్ర , అంబటి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## భవన నిర్మాణ కార్మికుల పరిహార బకాయిలు చెల్లించాలని ధర్నా



**ఏలేశ్వరం,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 01:-** బుధవారం నాడు భవన నిర్మాణ కార్మికుల పరిహార బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు నాయకులు పాకలపాటి సోమరాజు,పిల్ల రాంబాబు ఆధ్వర్యంల్లో భవన నిర్మాణ కార్మికులు స్థానిక మరిడమ్మ అమ్మవారి గుడి వద్ద నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి,తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సుదీర్ఘంగా ఆరు సంవత్సరాల పోరాట ఫలితంగా అనేక సంక్షేమ పథకాలు సాధించుకున్నారన్నారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు కోట్ల పరిహారం కార్మికులకు తక్షణం చెల్లించాలని,2020 నుండి పథకాలకు దరఖాస్తుల చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ఏప్రిల్ ఒకటి,రెండు,మూడు తేదీలలో మండల తాసిల్దార్ కి వినతి పత్రాలు సమర్పించి,2026 మే 6 చలో కలెక్టరేట్ ను ధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బస్సా దుర్గబాబు,అడపా శివ,ముప్పిడి సుశీలమ్మ,



## కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మాజీ చైర్పర్సన్ దంపతులకు ఘన సన్మానం

**ఏలేశ్వరం,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 1:-** పట్టణంలోని స్థానిక శ్రీ కామాక్షి కార్పెంటర్ కార్యాలయంలో అధ్యక్షుడు సేనాధిపతి రాజబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు.అనంతరం నగర పంచాయతీ మాజీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య దంపతులకు పదవీకాలం ముగిసిన సందర్భంగా యూనియన్ సభ్యులు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా చలమయ్య మాట్లాడుతూ పదవీకాలం ముగిసిన పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,కార్పెంటర్ యూనియన్ సభ్యులు అందరికీ నా సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొమ్మోజు తాతాచార్యులు,సెక్రెటరీ దుద్దుపూడి ఏసు,కార్యవర్గ సభ్యులు జామి రాజు,జామి శ్రీను, సంఘ పెద్దలు జామి ఆదినారాయణ, సింహాద్రి బ్రహ్మం,కిల్లంపల్లి శ్రీను, ఇంజరుపు ప్రసాదు,చిట్టిమోజు త్రిమూర్తులు,తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాకినాడ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



**ప్రత్తిపాడు,వజ్రభారతి,ప్రతినిధి,స్టేట్ బ్యూరో,ఏప్రిల్, 01:-** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం విశాఖపట్నం జిల్లా నుండి ఇటీవల కాకినాడ జిల్లాకు బదిలీపై వచ్చిన కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఎమ్.ఎన్. హరేంద్ర ప్రసాద్‌ను ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో తన బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా అభినందనలు తెలియజేసి, పరిపాలనలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని మౌలిక వసతులు, తాగునీటి సరఫరా, రోడ్లు, విద్య, వైద్య రంగాలకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం కలిగి పనిచేయాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే సూచించారు.అలాగే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అభివృద్ధి వేగవంతం కావడానికి ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ భేటీ స్నేహపూర్వక, సౌహార్ద వాతావరణంలో జరిగింది. జిల్లాలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా కలిసి పనిచేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశం జరిగిందని సమాచారం.

## ముక్కెళ్ల గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్

### ఘనంగా ఆహ్వానించిన సర్పంచ్ సలహాదారుడు రామచంద్ర



**తుగ్గలి ఏప్రిల్ 01(వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యేకు భాజా భజంత్రీ బాణసంచాల పూలమాల లతో పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యాం బాబు ముక్కెళ్ల సర్పంచ్ సలహాదారుడు రామచంద్ర ఘన స్వాగతం పలికారు బుధవారం ముక్కెళ్ల గ్రామంలో 47 లక్షల నిధులతో నూతన నిర్మించినటువంటి సిసి రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు అనంతరం ముక్కల గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు, వెంకట్ రామ్ చౌదరి , వెంకటపతి,మారెళ్ళ సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,ఎద్దులదొడ్డి శ్రీనివాస్ గౌడ్, మిద్దె వెంకటేష్ యాదవ్, బాలన్న, చెన్నంపల్లి కోటేష్ గౌడ్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా రాతన కొత్తూరులో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ దేవి సుంకులమ్మ దేవి వారి దేవర మహోత్సవం





### నాయకులను ఆహ్వానించిన కోటేశ్వరరావు

**తుగ్గలి ఏప్రిల్ 01(వజ్ర భారతి న్యూస్):** తుగ్గిలి మండల పరిధిలోని రాతన కొత్తూరు గ్రామం లో పెద్దమ్మ దేవి సుంకులమ్మ దేవి వారి దేవర మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యాం బాబు హాజరై కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు. రాతన కొత్తూరు గ్రామానికి చెందిన కోటేశ్వరరావు, పాండు, ఆహ్వానం మేరకు ఈ మహోత్సవానికి విచ్చేసి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాముడు, గుమ్మనూరు శీను, గుమ్మనూరు నారాయణ,పత్తికొండ డి.ఎస్.పి వెంకటరామయ్య,ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, పెద్దమ్మ దేవిని సుంకలమ్మ దేవినిదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి హారతి ఇచ్చి, ప్రజల శ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.ఈ మహోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొని, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. సంప్రదాయ పూజలు, హారతులు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోయింది.ఈ సందర్భంగా పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు, మాట్లాడు తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని, ప్రజలలో భక్తి భావాన్ని బలపరుస్తాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గవర్నర్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ వెట్రిసెల్వి



**ఏలూరు (వజ్ర భారతి) ఏప్రిల్ 01:** ఈనెల 2వ తేదీన పోలవరం పర్యటనకు రానున్న రాష్ట్ర గవర్నర్ కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వేట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ కిషోర్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులతో చర్చించనున్నారని తెలిపారు. అందువల్ల పర్యటనకు ఎటువంటి లోపాలు లేకుండా బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.హెలిప్యాడ్ ఏర్పాట్లపై ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రాజెక్ట్ పనుల పురోగతిని ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా గవర్నర్‌కు వివరించేలా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి పర్యటన విజయవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ భాస్కర్, డిపిఓ అనురాధ, జిల్లా పరిషత్ సీఈఓ భీమేశ్వరరావు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధతపై హర్షం వ్యక్తం చేసిన కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్01:** ఆంధ్రుల ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతి కు చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడం పట్ల ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం భావోద్వేగానికి గురిచేసిందని ఆమె పేర్కొన్నారు.మన సంకల్పం నిజాయితీగా ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని, అమరావతి రాజధాని దానికి గొప్ప నిదర్శనమని అన్నారు. ఎన్నో అవమానాలను భరించి, చివరి వరకు రాజీలేని పోరాటం చేసిన అమరావతి రైతులు, మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అమరావతికి మద్దతు తెలిపిన కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోది తో పాటు లోక్‌సభ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి అద్భుత రాజధానిగా రూపుదిద్దుకునే మార్గం సుగమమైందని పేర్కొన్నారు. అమరావతి రాజధానిపై ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపుతూ ముందుకు నడిపించిన విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసించారు. దేశవ్యాప్తంగా అమరావతికి మద్దతు లభించిన ఈ సమయంలో వైసీపీ వాకౌట్ చేయడం ఆ పార్టీ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సమన్వయంతో దేశంలోనే తొలి చట్టబద్ధత కలిగిన రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అవతరించబోతుండటం ఆనందకరమని కొవ్వాసు జగదీశ్వరి పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీలు టచ్‌లో ఉన్నారు: కవిత

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు తమతో టచ్‌లో ఉన్నారని, సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు ప్రకటిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, అసెంబ్లీలో సమయం అంతా అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం తిట్లు, విమర్శలు చేసుకోవడానికే సరిపోయిందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను శ్రీరాముడిని, కేసీఆర్ రావణుడు అని చెబుతున్నారని, కానీ శకుని ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. తాను బర్బరీకుడిని అని ముఖ్యమంత్రి చెప్పుకుంటుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో మావోయిస్టులు కూడా తమ పార్టీలోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారిది, తమది ఒకే అజెండా అని తెలిపారు. పార్టీ ఆవిర్భావానికి ముందు ఉమాభారతి సహా ఇతర పెద్దలను కలిసి ఆశీర్వాదం తీసుకుంటానని కవిత తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కోసం పోరాటం చేస్తామని తెలిపారు.యువతకు ఉద్యోగాలు దక్కకుండా జీవోల పేరుతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## హెల్మెట్ వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్సై

**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఏప్రిల్, 01:-** కాకినాడ జిల్లా జగ్గంపేటలోని గోకవరం రోడ్డులో బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు భద్రతా నియమాలను తెలియజేసి, ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు.

## మంత్రి లోకేష్ ని కలిసిన... విశ్వబ్రాహ్మణ రాష్ట్ర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ, ఏసిపి కిరణ్ కుమార్ ఆచారి

### విశ్వబ్రాహ్మణులకు ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికై మంత్రికి వినతి పత్రం అందజేసిన పార్వతమ్మ.





**వజ్రభారతి ఏప్రిల్ 1, ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** ఆంద్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబుని నివాసంలో బుధువారం ఆంద్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ పార్వతమ్మ విశ్వబ్రాహ్మణులకు సంబంధించిన ప్రధాన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ, విశ్వబ్రాహ్మణులకు ప్రధానంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని తెలిపినట్టు పార్వతమ్మ అన్నారు . ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ డాక్టర్ కె .యం. కిరణ్ కుమార్ ఏసీపీ ఆచారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు దశరథ ఆచారి, రామకృష్ణ ఆచారి, కర్రి శేషగిరిరావు, కోడూరి శేష బ్రహ్మాచారి,మోతడక వీరాచారి, అప్పలస్వామి, తునికి పాటి శివ, ఫణింద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## చేగొండపల్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ జగదీశ్వరి

**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 01:** పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామం వార్డు నెంబర్ 1లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి అర్హుడికి సమయానికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సత్తిబాబు, తుర్రము రమేష్, సచివాలయ సిబ్బం, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## చేగొండపల్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ జగదీశ్వరి



**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 01:** పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామం వార్డు నెంబర్ 1లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి అర్హుడికి సమయానికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సత్తిబాబు, తుర్రము రమేష్, సచివాలయ సిబ్బం, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డగింత

### 60 బస్తాలు స్వాధీనం ముగ్గురు నిందితులు పట్టుబాటు



**జీలుగుమిల్లి (వజ్రభారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 01:** జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకున్నారు. అంకంపాలెం గ్రామ శివారులో బుధవారం ఉదయం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఈ ఘటన వెలుగుచూసింది. వివరాల ప్రకారం, జీలుగుమిల్లి మండలానికి చెందిన సీఎస్-డీటీ సోడం వెంకట రమణకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ క్రాంతి కుమార్ తో కలిసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో ాూ39ుఖ 2959 నంబర్ గల మినీ వాన్‌లో 60 బస్తాల రేషన్ బియ్యాన్ని (ఒక్కోటి 50 కేజీలు) అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో కాకి సురేష్, నయీముంతల సోమశేఖరరావు, తంగెళ్ళ నాగేంద్రలను నిందితులుగా గుర్తించారు. కామయ్యపాలెం గ్రామానికి చెందిన రేషన్ బియ్యాన్ని కొయ్యలగూడెం వైపు తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. సుమారు 3000 కిలోల బియ్యం (విలువ రూ. 1,20,000)తో పాటు వాహనం (రూ. 2,00,000)ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం విలువ రూ. 3,20,000గా అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు.

# నియోజకవర్గంలోని తంగేడుకుంట ప్రాంతంలో 3వ రిజర్వాయర్ ఏర్పాటుకు పరిశీలన చేయండి

**హంద్రీనీవా సుజల స్రవంతి 9వ ప్యాకేజీలో కాల్వకు భూమి కోల్పోయిన రైతులకు భూ పరిహారం చెల్లించండి**

**నియోజకవర్గం లో రైతులను మల్బరీ సాగు వైపు దృష్టి మళ్లించండి**

**బుక్కపట్నం చెరువు కింద ముంపు బాధితులకు నష్టపరిహారంతో పాటు కోల్పోయిన భూమికి బదులు అదనంగా భూమి కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**




**పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 01:-** సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా సమీక్షా సమావేశంలో,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్,సవితమ్మ సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్,ధర్మవరం నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్,డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్,ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఇతర డైరెక్టర్లు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ...పుట్టపర్తి నియోజవర్గంలో 193 చెరువులను,2 రిజర్వాయర్లను హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను నింపాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరిక మేరకు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, ఇరిగేషన్ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో పుట్టపర్తి మండలం గాజులపల్లి, నల్లమాడ మండలం నల్లగొండ రిజర్వాయర్లు ఏర్పాటు చేసేలా, ఇరిగేషన్ అధికారులు అంచనాల వేశారన్నారు. వీటికి అదనంగా మూడవ రిజర్వాయర్ ఓడి చెరువు మండలం తంగేడు కుంట పంచాయతీలో మద్దకవారిపల్లిలో ఏర్పాటు చేసేలా,ఇరిగేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. వీటిపై ఇరిగేషన్ ఇంజనీర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి,తగు ప్రతిపాదనలు సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని ఇన్ ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్,జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇరిగేషన్ అధికారులకు సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు పెద్ద కమ్మవారిపల్లి వద్ద హంద్రీనీవా సుగల స్రవంతి తొమ్మిదవ ప్యాకేజీలో,కాలువకు భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం చెల్లించకపోగా ,అధికారులు స్పందనలేని సమాధానాలు చెబుతున్నారని,హంద్రీనీవా 9వ ప్యాకేజీలో ఇంకా ఎంతమంది రైతులకు పరిహారం చెల్లించాలి. ఇప్పటివరకు చెల్లించలేక పోవడానికి గల కారణాలను అధికారులు సమగ్ర విచారణ జరిపి,రైతులకు పరిహారం అందే విధంగా చేయాలని ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ కి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా బుక్కప ట్నం చెరువు కింద ముంపు రైతులకు తగిన పరిహారంతో పాటు కోల్పోతున్న భూమిని ప్రత్యామ్నా యంగా ప్రభుత్వం మంజూరు చేయాలని, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా చిన్న నీటిపారుదల చెరువులను హంద్రీనీవా నీటితో పూర్తిగా నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,అందులో భాగంగా వాటికి మరమ్మతులు చేపట్టి చెరువుల గట్లను పటిష్టం చేయాలని కోరారు. గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ముందస్తుగా అలాంటి గ్రామాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాటికి సంబంధించిన ప్రభుత్వ రాయితీ పథకాలు ఏవి ప్రజలకు తెలియడం లేదని,వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. హిందూపురం మడకశిర ప్రాంతాల్లో మల్బరీ పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారని, నియోజవర్గంలో మల్బరీ సాగు విస్తీర్ణం బాగా తగ్గిందని గుర్తు చేశారు. మల్బరీ పంట వైపు రైతులను దృష్టి మళ్ళిస్తే మంచి లాభదాయకంగా ఉంటుందని, అటువైపు రైతులను దృష్టి సాదించేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో గడ్డి కొరత ఎక్కువగా ఉందని వాటి పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పశువర్ధక శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని అన్ని చెరువులను నీళ్లు ఇస్తే,గ్రామాల్లో ఉన్న బోర్లు నీటిమట్టం పెరిగి త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. అదేవిధంగా ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తినీ పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ,ప్రభుత్వం డిపిఆర్ ప్రాజెక్టును తయారు చేసిందని అందుకు తగిన చర్యలు తీసుకొని, పుట్టపర్తి బుక్కపట్నం కొత్తచెరువు మూడు మండలాలను కలుపుతూ,పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా అంతరంగానికి తగిన ఆదేశాలు ఇచ్చారని,ఆ దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి సవాల్ విసిరిన కాటా శ్రీనివాస్ గౌడ్

**పఠాన్ చేరులో నువ్వా నేనా?**

**పరస్పర సవాల్ విసిరిన కాట శ్రీనివాస్ గౌడ్... గూడెం మహిపాల్ రెడ్డి**




**పటాన్ చెరువు వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 01 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు తాలూకా పరిధిలోని కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ పఠాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడని గూడెం మహిపాల్ రెడ్డికి సవాల్ విసురుతూ,నీకు దమ్ము ధైర్యం ఉంటే, 11 గంటలకు బిరంగూడ శివాలయం దెగ్గరకు రా తేల్చుకుందాం అని,నువ్వు చేసినా అక్రమాలపై పక్క సాక్షలతో శివాలయంలో శివుని సాక్షిగా నిరూపిస్తా,నాపైన నువ్వు చేసినా ఆరోపణలు దమ్ముంటే నిరూపించు,నువ్వు మనిషి పుట్టుక పుడితే,నా సవాల్ స్వీకరించి రేపు శివాలయం దెగ్గరకు రా, నువ్వు రాకపోతే నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు?

**ఇక ప్రెస్ మీట్ లు వద్దు,డైరెక్ట్ పేస్ టు పేస్ తేల్చుకుందాం,**

అన్నింటికి సమాధానం రేపు 11 గంటలకు బీరంగూడ శివాలయం నిరూపిస్తానని కాట శ్రీనివాస్ గౌడ్ సవాలు విసరడం జరిగింది, పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు తాలూకా ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఇరువురు ఒకరికొకరు పరస్పరం సవాలు విసురుకోవడం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్యకర్తల మధ్య ఉధృత వాతావరణం నెలకొనే ప్రమాదం కనిపించింది అని పలువురు నేతలు వెల్లడించడం జరిగింది, వీరి ఇరువురు సవాళ్లు చివరకు ఎటు దారి తీస్తదోనని కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు వెల్లడిస్తున్నారు.



## జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 01 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (బి.మహేందర్):** పకడ్బందీగా జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తాసిల్దార్లను ఆదేశించారు. బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని ఇండ్ల గణన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జన గణన మొదటి దశలో బాగంగా చేపట్టే ఇండ్ల గణన ప్రక్రియ వచ్చే నెల మే 11నుంచి జూన్ 09 వరకు నిర్వహించే ఇండ్ల గణనకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల గణన జాబితా బ్లాక్ లను తయారు చేయడానికి మండలంలోని ఒక రెవెన్యూ గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని గరిష్టంగా 300ఇండ్లు లేదా 800 జనాబా ఉండేటట్లు ఇండ్ల గణన బ్లాక్ లను సి ఎం ఎం ఎస్ పోర్టల్ ద్వారా తయారు చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా పటిష్టంగా జనగణన బ్లాకుల రూపకల్పన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు సి ఎం ఎం ఎస్ పోర్టల్ నిర్వహణ చేసే ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చేసేందుకుతగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్,ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు.



## చిగురుమామిడిలో అగ్ని ప్రమాద బాధితులకు యుటిఎం స్టీవెన్ దొర సహాయం



**వేలేరుపాడు (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 01 :** ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం చిగురుమామిడి గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నాలుగు ఇళ్లు పూర్తిగా కాలిపోయిన ఘటనలో బాధిత కుటుంబాలకు సహాయం అందింది. యుటిఎం ప్రెసిడెంట్ స్టీవెన్ దొర ఆధ్వర్యంలో బాధిత నాలుగు కుటుంబాలకు నగదు సహాయం మరియు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి రూ. 30,000 చొప్పున నగదు సహాయం అందించడంతో పాటు, రూ. 5,000 విలువైన నిత్యావసర సరుకులు అందించారు. అలాగే కుర్చీలు, గిన్నెలు, ఐరన్ మంచాలు, బకెట్లు, కూరగాయలు, బియ్యం, దుప్పట్లు వంటి అవసరమైన వస్తువులను కూడా పంపిణీ చేశారు. ఈ సహాయం బాధిత కుటుంబాలకు కొంత ఊరటనిచ్చింది. ఈ కార్యక్రమంలో మోజెస్, ఫాదర్ సుధాకర్, పండు, రాజు, కృపారావు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు కూడా హాజరై సహాయక చర్యలను అభినందించారు.

# ఇందిరమ్మ ఇళ్ల కమిటీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ కేసులు

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### పూర్తి పారదర్శకతతో సర్వే

### పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరువు వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 01 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేస్తున్న క్రమంలో.. ఎవరైనా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల పేరుతో ఇల్లు, స్థలాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలోని వేల మంది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పేరుతో సొంత స్థలము ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తోందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి వీటిని అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఇందిరమ్మ కమిటీ సభ్యుల పేరుతో కొందరు వ్యక్తులు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, పట్టణాలు, డివిజన్లలో తిరుగుతూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామంటూ వేల రూపాయలు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని గృహ నిర్మాణ శాఖ జిల్లా పీడీ చలపతిరావు ను ఆదేశించారు. ఈ అంశంపైన వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అక్రమార్కులకు అధికారులు సహకరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలో సర్వే జరుగుతుందని.. అతి త్వరలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఈ సుజాత, ఏఈ లు పాల్గొన్నారు.



## రుద్రారంలో ఘనంగా హనుమాన్ జయంతి

### హనుమాన్ దేవాలయం పునర్నిర్మానానికి భూమి పూజ

### హాజరైన ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువు వజ్రభారతి న్యూస్ 01 రాష్ట్ర బ్యూరో(డా.ఏర్పుల శ్రీనివాస్):** హనుమంతుడు భక్తి, శక్తి, వినయం, నిస్వార్థ సేవలకు ప్రతీక అని.. ఆయన జీవితం మనుషులందరికీ ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పక్కన గల వీర హనుమాన్ దేవాలయం పరిధిలోగల హనుమాన్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల వీర హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాలు ధ్వంసం చేసిన నేపథ్యంలో.. దేవాలయం పునర్నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాలు ఎంత గానో దోహదపడతాయని తెలిపారు. హనుమాన్ దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## బొల్లారంలో సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే

### మోడీ ప్రభుత్వం నియంతృత ప్రభుత్వం

### కార్మిక వ్యతిరేకి మోడీ

### పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాలి

### సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య



**వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 01 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** వివిధ కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈరోజు బొల్లారంలో సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగినది, ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంపై ప్రజలు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు, మోడీ ప్రభుత్వం నియంతృత్వ ప్రభుత్వమని ఆయన అన్నారు, మోడీ ఏకపక్షంగా పోతున్నారని, తన విధానాలకు వెంటనే స్వస్తి పలికాలని ఆయన డిమాండ్ చేశారు, లేబర్ కోడ్ లు కార్మికులకు వ్యతిరేకమైనవి వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడుతున్న, సమ్మెలు చేస్తున్న మోడీ ఏకపక్షంగా అమలు చేయాలని పూనుకోవడం దురదృష్టకరమైన ఆయన అన్నారు. ఈరోజు నుంచి దేశమంతా లేబర్ కోడ్ లు అమలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి ముత్యాలు అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు ఆపడం లేక ఎండ దెబ్బ కు కళ్ళు తిరిగి పడిపోతున్న ప్రయాణికులు

### పట్టించుకోని సంబంధిత అధికారులు

చిలిపిచేడ్ వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్,01 రాష్ట్ర బ్యూరో(డా. ఏర్పుల శ్రీనివాస్):మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం, చండూరు ఎక్స్ రోడ్ వద్ద నర్సాపూర్ వెళ్లే ప్రయాణకులకు నర్సాపూర్ వెళ్లే బస్సులు ఆపడం లేదని ఎండ ఎక్కువగా కొట్టడం మూలాన కనీసం బస్టాప్ లేక ఎండలో నిలుస్తున్న బస్సులు ఆపడం లేదని కనీసం నీరు తాగుదామంటే నీరు లేక కళ్ళు తిరిగి పడిపోతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు ప్రభుత్వాలు ఎన్ని మారినా ఈ ఏరియా బస్ స్టాప్ గాని నీళ్లు పెట్టడం గాని చేయడం లేదని ప్రజలు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఎవరైనా దాతలు గాని త్రాగడానికి ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రయాణికులు వాపోయారు.



## మీ సేవ' ఛార్జీల పెంపు

### రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్న మీసేవ నిర్వాహకులు

### ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 01 జిల్లా స్టాఫ్ రిపోర్టర్(బి. మహేందర్):** టి జి మీ సేవ' కేంద్రాల ద్వారా అందించే వివిధ ధ్రువపత్రాలు, ఇతర సేవలకు ప్రభుత్వం ఛార్జీలు పెంచిందని. నేటి నుంచే అవి అమల్లోకి వచ్చాయని 10 సంవత్సరాల మీసేవ నిర్వాహకుల కల నెరవేరిన వేళ అని. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి మీసేవ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మీసేవ చార్జీల పెంపుపై అదనపు కలెక్టర్ నగేష్ బుధవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మీసేవ నిర్వాహకుల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని ధరల పెంపు నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకోవడం జరిగిందని అన్నారు. మీసేవ నిర్వాహకులకు ఊరట కలిగించే విషయంగా అభివర్ణించారు. ఇప్పటివరకు రూ.35గా ఉన్న కనీస ఛార్జీని రూ.62కి పెంచడం జరిగిందని, “ఏ” కేటగిరీ సేవలకు రూ.62 “బి” కేటగిరీ సర్వీసులకు రూ.80 చొప్పున రుసుమును నిర్ణయించిందన్నారు. “బి” కేటగిరీలో కమ్యూనిటీ, ఇన్కమ్, రెసిడెన్స్, రేషన్ కార్డు, ఓ బి సి, ఈ డబ్ల్యూ ఎస్, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ తదితర సేవలున్నాయి. 03 తారీకు మెయింటినెన్స్ డే లో భాగంగా మీసేవ కేంద్రాలు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేయవని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా మీసేవ కార్యకలాపాలు నిర్వహించబడతాయని మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.





## పారాక్వాట్ గడ్డి మందు అమ్మకాలు జరిపే ఫర్టిలైజర్ దుకాణదారులపై కఠిన చర్యలు

### రైతులు పారాక్వాట్ గడ్డి మందు కొనడం వాడడం చేయరాదు

### జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్

**మెదక్ జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 01 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (బి.మహేందర్):**పారాక్వాట్ గడ్డి మందు నిషేధంపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు. 01 . 04. 2026 నుండి పారాక్వాట్ గడ్డి మందు దాని ఉత్పన్నాళ్ళు/సుత్రికరణ అమ్మకాలు, నిల్వల పై పై తెలంగాణ ప్రభుత్వం 60 రోజుల వరకు నిషేధం విధిస్తూ జీవో ఎంఎస్ నెంబర్:24 ఉత్తర్వులు జారీ చేసిందనీ, కావున మెదక్ జిల్లా రైతులందరికీ విజ్ఞప్తి చేయడం ఏమనగా పారాక్వాట్ గడ్డి మందు కొనడం వాడకం చేయరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి పారాక్వాట్ గడ్డి మందు అమ్మిన ఫర్టిలైజర్ దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోబడుననీ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వేసవిలో త్రాగు నీటి సమస్యలు రాకుండా చూడాలి: మంత్రి సీతక్క

**ములుగు జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 01 రాష్ట్ర బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్):** వేసవి కాలం లో త్రాగు, సాగు నీటికీ ఎద్దడి తలెత్తకుండా జిల్లాలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి త్రాగు, సాగు నీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, గుత్తికోయ ప్రాంతాలలో ప్రత్యేక ప్రణాళికల చేతి పంపు, ట్రాక్టర్ ట్యాంక్ ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చూడాలని లబ్ధిదారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని నిర్మాణాలలో వేగం పెంచేలా చూడాలని, మంజూరు అయిన ఇండ్ల లబ్ధిదారులు ఇప్పటివరకు గ్రౌండింగ్ చేయకపోతే దానికి గల కారణాలు సేకరించి లబ్ధిదారులు మహిళ సంఘం లో ఉంటే వారికి వెంటనే లక్ష రూపాయల రుణం అదే విధంగా చూడాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా 200 కోట్ల రూపాయల నిధులతో గోదావరి జలాలను జిల్లాకు మళ్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, గ్రామ పంచాయితీలకు మంజూరు చేసిన నిధులను నియమ నిబంధనల ప్రకారం మాత్రమే ఉపయోగించుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రజాధనాన్ని వృధా కాకుండా చూసుకోవాలని సూచించారు. చిన్న అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు పెద్ద మొత్తంలో ప్రయోజనాలు చేకూరుతాయని, జిల్లా అభివృద్ధి కోసం మెరుగైన ప్రణాళికలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ సి ఈ సురేష్, ఈ ఈ మాణిక్య రావు, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## భారత్‌లో ఒరాకిల్ 12,000 మందికి ఉద్వాసన
### ప్రపంచవ్యాప్తంగా 30,000 ఉద్యోగాల కోత

న్యూఢిల్లీ: యూఎస్ ఐటీ దిగ్గజం ఒరాకిల్ తాజాగా దేశీయంగా విధులు నిర్వహిస్తున్న 12,000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది. ఈ బాటలో ప్రపంచవ్యాప్తంగా 30,000 ఉద్యోగాలకు కోత పెట్టినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. వచ్చే నెలలో మరింత మందిని ఉద్యోగాల నుంచి తప్పించనున్నట్లు సమాచారం. దేశీయంగా కంపెనీలో సుమారు 30,000 మంది పనిచేస్తున్నారు. అయితే ఈ అంశాలపై స్పందించేందుకు ఒరాకిల్ నిరాకరించడం గమనార్హం! సిబ్బందికి ఈమెయిల్ ద్వారా ఉద్యోగ కోత వివరాలను ఒరాకిల్ వెల్లడించినట్లు తెలుస్తోంది. కనీసం ఏడాదిపాటు సేవలందించిన ఉద్యోగులకు 15 రోజుల వేతనంసహా.. లీవ్ ఎన్‌క్యాబమెంట్, అర్హతగలవారికి గ్రాట్యుటీ తదితర ప్రయోజనాలు ఆఫర్ చేస్తోంది.

## బంగారం ధరలు.. ఊహకందని మార్పులు!




ఇటీవల కాలంలో బంగారం ధరలు గంటల వ్యవధిలోనే ఊహకందని విధంగా మారిపోతున్నాయి. ఉదయం ఒక రేటు ఉంటే.. సాయంత్రానికి మరో రేటు ఉంది. ఈ రోజు కూడా ఇదే బాటలు గోల్డ్ రేటు అడుగులు వేసింది. ఈ కథనంలో దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి ధరలు ఎలా ఉన్నాయో వివరంగా తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 136850 రూపాయల వద్ద ఉన్న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర, సాయంత్రానికి 137050 రూపాయల వద్దకు చేరింది. అంటే ఉదయం నుంచి సాయంత్రానికి ధర రూ.200 పెరిగింది. 24 క్యారెట్ల ధర రూ. 149290 నుంచి 149510 రూపాయల వద్దకు చేరింది. ఇదే ధరలు బెంగళూరు, ముంబై నగరాల్లో కూడా కొనసాగుతాయి. ఢిల్లీలో కూడా ధరలు పెరిగాయి. 24 క్యారెట్ల ధర 10 గ్రాముల బంగారం ధర 149660 రూపాయల వద్దకు చేరగా.. 22 క్యారెట్ల తులం గోల్డ్ రేటు 137200 రూపాయాల వద్దకు చేరింది. ఈ రేట్లు ఉదయానికి, సాయంత్రానికి చాలా తేడా ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. అయితే.. చెన్నై నగరంలో మాత్రం బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. కాబట్టి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు 136700 రూపాయల వద్ద, 24 క్యారెట్ల తులం పసిడి ధర 149130 రూపాయల వద్ద ఉంది. కేజీ వెండి ధర రూ.250000 వద్ద ఉంది. ఈ రోజు (మంగళవారం) కేజీ సిల్వర్ రేటు రూ.5000 తగ్గడంతో రూ.2.5 లక్షల వద్ద నిలిచింది. అయితే ఢిల్లీలో వెండి రేటు రూ.5000 పెరిగింది. దీంతో అక్కడ కేజీ సిల్వర్ ధర రూ.2.5 లక్షల వద్ద ఉంది.

## పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు ఇలా..

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, పీపీఎఫ్ సహా చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్రం వరుసగా ఎనిమిదో త్రైమాసికంలోనూ యథాతథంగా కొనసాగించనుంది. 2026--27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి సంబంధించి ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు వివిధ స్మాల్ సేవింగ్స్ స్కీములపై వడ్డీ రేట్లలో మార్పులేమీ ఉండవని ఆర్థిక శాఖ సోమవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం సుకన్య సమృద్ధి స్కీముపై 8.2 శాతంగా, మూడేళ్ల టర్మ్ డిపాజిట్లపై 7.1 శాతంగా, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), పోస్టాఫీస్ సేవింగ్స్ డిపాజిట్ స్కీములపై వరుసగా 7.1 శాతం, 4 శాతంగా వడ్డీ రేట్లు ఉంటాయి. కిసాన్ వికాస పత్రాలపై 7.5 శాతం, ఎన్ఎస్‌సీలపై 7.7 శాతం, మంత్లీ ఇన్‌కం స్కీముపై 7.4 శాతంగా వడ్డీ రేటు కొనసాగుతుంది. కేంద్రం చివరిసారిగా 2023--24 నాలుగో త్రైమాసికంలో కొన్ని పథకాల రేట్లను మార్చింది.

# క్రెడిట్ కార్డుతో ఆస్తులు కొంటున్నారా? చిక్కులు తప్పవు



విదేశాల్లో, అందులోనూ దుబాయ్‌లో సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకుంటున్న భారతీయులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా అంతర్జాతీయ క్రెడిట్ కార్డులను (ఐసీసీ) ఉపయోగించి దుబాయ్‌లో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టిన పలువురికి నోటీసులు జారీ అవుతున్నాయి. అజాగ్రత్తగా చేసిన ఈ లావాదేవీలు ఇప్పుడు 'ఫెమా' ఉల్లంఘనల కింద ఇన్వెస్టర్లను ఇరకాటంలో పడేసింది. దుబాయ్‌లోని రియల్ ఎస్టేట్ డెవలపర్లు పంపిన పేమెంట్ లింక్‌ల ద్వారా లేదా నేరుగా అక్కడికి వెళ్లినప్పుడు క్రెడిట్ కార్డుల ద్వారా భారతీయులు భారీగా చెల్లింపులు చేశారు. ప్రాథమిక డిపాజిట్లు చెల్లించడానికి చాలా మంది ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. అయితే, భారతీయ విదేశీ మారకద్రవ్య నియంత్రణ చట్టాల ప్రకారం ఇది తీవ్రమైన నేరం.

**చట్టం ఏం చెబుతోంది?**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం.. లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద ఒక భారతీయుడు ఏడాదికి గరిష్టంగా 2,50,000 డాలర్ల వరకు మాత్రమే విదేశాల్లో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది అధికారిక బ్యాంకింగ్ ఛానెల్స్ ద్వారానే జరగాలి. అంతర్జాతీయ క్రెడిట్ కార్డులను కేవలం కరెంట్ అకౌంట్ లావాదేవీలకే (హోటల్ బిల్లులు, షాపింగ్, సర్వీసులు) వాడాలి. క్రెడిట్ కార్డ్ లావాదేవీ అనేది ఒక రకమైన స్వల్పకాలిక రుణం. విదేశాల్లో ఆస్తులు కొనడానికి క్రెడిట్ కార్డులో అప్పు తీసుకోవడాన్ని ఆర్‌బీఐ నిషేధిస్తుంది.

**ఇన్వెస్టర్ల పరిస్థితి**

నోటీసులు అందుకున్న వారు ఇప్పుడు అటు ఆస్తిని వదులుకోలేక, ఇటు చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోలేక సతమతమవుతున్నారు. ఈ పరిస్థితుల్లో క్రెడిట్ కార్డ్ ద్వారా చేసిన చెల్లింపును వెనక్కి తీసుకోవాలని బిల్డర్‌ను కోరవచ్చు. అయితే, కొత్తగా నిధులు పంపాలంటే ప్రస్తుత డాలర్ రేటు ప్రకారం భారీగా ఖర్చవుతుంది. నిబంధనల ఉల్లంఘనకు గానూ జరిమానా చెల్లించాల్సి రావొచ్చు. ప్రస్తుతం దుబాయ్ రియల్ ఎస్టేట్ మార్కెట్ కొంత మందగించడంతో ఆస్తిని తక్కువ ధరకే విక్రయించాల్సి ఉంటుంది.

**పరిష్కారం ఉందా?**

నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇన్వెస్టర్లు 'కాంపౌండింగ్' ప్రక్రియ ద్వారా ఈ సమస్యను సరిదిద్దుకోవచ్చు. తాము తెలియక చేసిన పొరపాటును అంగీకరిస్తూ ఆర్‌బీఐ వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఒకవేళ నిధుల మూలాలు సక్రమంగా ఉండి హవాలా వంటి అక్రమ మార్గాలు లేవని తేలితే ఈడీ అభ్యంతరం చెప్పకపోవచ్చు. నిబంధనల ప్రకారం కొంత జరిమానా చెల్లించి లావాదేవీని రెగ్యులరైజ్ చేయవచ్చు. ఒకవేళ పొరపాటు చిన్నదైతే ఆర్‌బీఐ రూ.2 లక్షల వరకు పెనాల్టీతో సరిపెట్టే అవకాశం ఉంది. విదేశాల్లో పెట్టుబడులు పెట్టేటప్పుడు కేవలం సౌలభ్యం కోసం క్రెడిట్ కార్డులను వాడటం ముప్పును కొనితెచ్చుకోవడమే. ఇన్వెస్టర్లు నిబంధనల పట్ల అవగాహన పెంచుకోవాలి.

# మొబైల్స్, ఏసీ రేట్లకు రెక్కలు

### రూ.20 వేలకు చేరనున్న ఎంట్రీ లెవెల్ 5జీ ఫోన్ ధర

### రూ. 40 వేలకు 3 స్టార్ 1.5 టన్ను ఏసీలు

### ముడి వస్తువుల వ్యయాల పెరుగుదల, రూపాయి పతనం కారణం



ముడి వస్తువుల వ్యయాల పెరుగుదల, రూపాయి విలువ క్షీణిస్తుండటం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల్లాంటి ప్రతికూల పరిస్థితులతో మొబైల్స్, టీవీల నుంచి ఎయిర్ కండీషనర్ల వరకు అన్నింటి రేట్లకు రెక్కలొస్తున్నాయి. గత నవంబర్--డిసెంబర్ నుంచి స్మార్ట్‌ఫోన్లు, టీవీల రేట్లు ప్రతి 30--60 రోజులకోసారి పెరుగుతూనే ఉన్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. సాధారణంగా ఉత్పత్తి పరిమాణం పెరిగే కొద్దీ, ముడి వస్తువుల వ్యయాలు తగ్గి కంపెనీలు చౌకగా ఉత్పత్తులను అందించేందుకు ప్రయత్నిస్తాయి. ఒకవేళ కొన్నాళ్లు పరిస్థితి అటూ ఇటూ అయినా అమ్మకాలను పోగొట్టుకోవడానికి ఇష్టపడక, అదనపు భారమేదైనా పడితే తామే భరించి, రేట్లను పెంచకుండా జాగ్రత్త పడుతుంటాయి. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడంతో భారాన్ని వినియోగదారులకి బదలాయిస్తున్నాయి. దీనితో ఎంట్రీ లెవెల్ టీవీలు, స్మార్ట్‌ఫోన్ల ధరలు తిరిగి 6--8 ఏళ్ల క్రితం నాటి స్థాయికి చేరుకుంటున్నాయి. వేసవి వడగాలి..: ఏసీల్లో పెద్ద ఎత్తున అమ్ముడయ్యే కేటగిరీ ఉత్పత్తులు, ఫ్రిజ్‌లు,, వాషింగ్ మెషిన్ల ధరలు కూడా ఈ నెల నుంచి భారీగా పెరుగుతున్నాయి. తొలిసారిగా కొనుక్కునే వారు ఎక్కువగా మొగ్గు చూపే 3 స్టార్ 1.5 టన్ను ఏసీల రేట్లు గతేడాది వేసవిలో సుమారు రూ. 32,000--34,000గా ఉండగా ఈ ఏప్రిల్‌లో రూ. 37,000--40,000కు పెరగనున్నాయి. కమోడిటీల ధరలు పెరగడం, కొత్త ప్రమాణాల అమలు కారణంగా ఏసీల రేట్లు 12 శాతం వరకు పెరగనున్నట్లు బ్లూస్టార్ గ్రూప్ ప్రెసిడెంట్ మోహిత్ సూద్ ఇటీవలే వెల్లడించారు. ఏప్రిల్ నుంచి ఈ పెంపు అమల్లోకి రానున్నట్లు వివరించారు. మరోవైపు, ఎంట్రీ లెవెల్ 5జీ స్మార్ట్‌ఫోన్ల రేట్లు దీపావళి సమయంలో రూ. 10,000 లోపు ఉండగా, ప్రస్తుతం 13,000--14,000కి చేరాయి. కొన్ని బ్రాండ్స్ అయితే రాబోయే 2--3 నెలల్లో ఈ ఫోన్ల రేట్లు రూ. 20,000కి కూడా చేరొచ్చని చెబుతున్నాయి. 32 అంగుళాల స్మార్ట్ టీవీ రేటు గతేడాది రూ. 6,500 స్థాయిలో ఉంటే, ఇప్పుడు రూ. 8,500గా ఉందని, మే నాటికి రూ. 10,000కు చేరొచ్చనేది పరిశ్రమ వర్గాలు మాట. వివో, ఒప్పో, శాంసంగ్, షావోమీలాంటి బ్రాండ్లు కొన్ని స్మార్ట్‌ఫోన్ల రేట్లను 10 శాతం వరకు పెంచనున్నట్లు సంకేతాలిచ్?చనట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. మెమొరీ చిప్‌ల రేట్లు గత 5--6 నెలలుగా పెరగడం, గల్ఫ్ యుద్ధంతో పాటు రూపాయి బలహీనపడటమనేది కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వివరించాయి.

**సెకండ్ హ్యాండ్ ఫోన్స్ వైపు చూపు..**

సాధారణంగా త్రైమాసికాలవారీగా రేట్లను తగ్గించడం, డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు ప్రకటించడం ద్వారా కస్టమర్లను ఆకర్షించేందుకు, తమ ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకునేందుకు కంపెనీలు ప్రయత్నిస్తుంటాయి. కానీ ప్రస్తుతం అలాంటివేమీ లేకపోగా రేట్లు మరో పది శాతం వరకు పెరగనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనితో డిమాండ్‌పైనా ప్రభావం పడుతోంది. కొత్త ఫోన్లకు బదులు సెకండ్ హ్యాండ్, రీఫర్బిబ?డ ఫోన్ల వైపు కొందరు కొనుగోలుదారులు మొగ్గు చూపుతుండగా, మరికొందరు పూర్తిగా కొనుగోలు నిర్ణయాన్నే వాయిదా వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రూ. 20,000 వరకు ఖరీదు చేసే ఫోన్లపై జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించాలంటూ ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేసేందుకు మొబైల్ రిటైలర్ల సంఘం సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది 18 శాతంగా ఉంది.

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా వెన్నాపు సుధాకర్

**పెరవలి, వజ్రభారతి, ఏప్రిల్ 1:** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది వెన్నపు సుధాకర్ ఏప్రిల్ 1వ తేదీ బుధవారం తణుకు కోర్టు పరిధిలో గల ఎస్సీ, ఎస్టీ, బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘానికి ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తానని, ముఖ్యంగా యువ న్యాయవాదులకు సహకారం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. అభ్యుదయ దృక్పథంతో పనిచేస్తూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని ఆయన సంకల్పం వ్యక్తం చేశారు. ఈ ఎన్నిక సందర్భంగా సహ న్యాయవాదులు, స్నేహితులు వెన్నపు సుధాకర్ కి అభినందనలు తెలిపారు.



## జేబులో జ్యూసర్.. బాటిల్ బ్యాగ్: ఇవిగో సమ్మర్ గ్యాడ్జెట్స్

ఆఫీసులో ఉన్నప్పుడైనా లేదా జిమ్ పూర్తి చేసొచ్చినా, బయట దొరికే షుగర్ డ్రింక్స్ తాగి విసిగిపోయారా? ఎక్కడున్నా సరే 'ఫ్రెష్'గా జ్యూస్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇందుకోసమే వచ్చేసింది ఈ రీచార్జబుల్ పోర్టబుల్ జ్యూసర్! ఇది మామూలు మిక్సీ కాదు, మీరు ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకెళ్లగలిగే ఒక మినీ మ్యాజిక్ బాటిల్! పైగా దీనికి వైర్లు లేదా ప్లగ్ పాయింట్లతో పనిలేదు. ఇందులో ఉన్న పవర్‌ఫుల్ బ్యాటరీని మీ మొబైల్ చార్జర్ లేదా పవర్ బ్యాంక్‌తో చార్జ్ చేసుకుంటే చాలు. ప్రయాణాల్లో ఉన్నా, క్యాంపింగ్‌లో ఉన్నా సెకన్లలో తాజా ఫ్రూట్ జ్యూస్‌లు, స్మూతీలు రెడీ అయిపోతాయి. జ్యూసర్ లీక్--ప్రూఫ్ డిజైన్‌తో వస్తుంది, కాబట్టి మీ బ్యాగ్‌లో పెట్టుకున్నా చిందుతుందనే భయం ఉండదు. ధర రూ. 570 మాత్రమే!








# ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టిన శ్రీముఖి..

## హైదరాబాద్‌లో కొత్త రెస్టారెంట్ ప్రారంభం

టాలీవుడ్ ప్రముఖ యాంకర్, నటి శ్రీముఖి ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న క్యాపిటల్ పార్క్‌లో తన స్నేహితులు శ్రావణ్, ఆనంద్, రవిలతో కలిసి 'ఫుర్సత్'(ఖీబతీయ్ =వర్ఘుబతీఘుత్) అనే రెస్టారెంట్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా శ్రీముఖి మాట్లాడుతూ.. తనకు భోజనం అంటే చాలా ఇష్టమని, ముఖ్యంగా బిర్యానీ, చికెన్ కర్రీలతో పాటు వెజిటేరియన్ వంటకాలను కూడా ఆస్వాదిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి ప్రశాంతంగా గడిపేలా, ఒక మంచి అనుభూతిని అందించేలా ఫుర్సత్‌ను తీర్చిదిద్దినట్లు ఆమె వివరించారు. ఈ రెస్టారెంట్‌లో సుమారు 300 మంది కూర్చునే సదుపాయంతో పాటు ప్రత్యేకమైన బ్యాంక్వెట్ హాల్స్ కూడా ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. నల్లి గోష్ట్ బిర్యానీ వంటి ప్రత్యేక వంటకాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని, సరసమైన ధరలకే నాణ్యమైన ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని శ్రీముఖి పేర్కొన్నారు. భాగస్వాములు శ్రావణ్, ఆనంద్, రవి మాట్లాడుతూ.. రుచి, సేవలలో ఎక్కడా రాజీ పడకుండా సంప్రదాయ, ఆధునిక వంటకాల కలయికతో మెనూని రూపొందించామని చెప్పారు. కార్పొరేట్ సమావేశాలకు, కుటుంబ వేడుకలకు ఫుర్సత్ ఒక ఉత్తమ గమ్యస్థానంగా మారుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. వినూత్నమైన డైనింగ్ కాన్సెప్ట్‌తో ప్రారంభమైన ఈ రెస్టారెంట్, శ్రీముఖి భాగస్వామ్యంతో హైదరాబాద్ ఆహార ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది.



# ముందు అనుకున్నారు.. ఫైనల్‌గా ఫిక్స్ చేశారా?

రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న సినిమా 'పెద్ది'.. మరో నెల రోజుల్లో థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే షూటింగ్ నడుస్తుండటంతో వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని రూమర్స్ వస్తున్నాయి. మరోవైపు చరణ్ పుట్టినరోజున ఓవర్సీస్ బుకింగ్స్ ఓపెన్ అవుతాయని అధికారికంగా ప్రకటించడంతో వాయిదా లాంటిది లేదని పరోక్షంగా క్లారిటీ ఇచ్చినట్లయింది. అయితే ఈ మూవీలోని ఐటమ్ సాంగ్ ఎవరు చేస్తారా అనే ప్రశ్న కూడా ఇంకా అలానే మిగిలిపోయింది. ఫైనల్‌గా దానికి సమాధానం దొరికేసినట్లు కనిపిస్తోంది. గతంలో 'పెద్ది' ఐటమ్ కోసం పూజా హెగ్డే, ఆయేషా ఖాన్, మృణాల్ ఠాకుర్.. ఇలా చాలా పేర్లు వినిపించాయి. కానీ పాట షూటింగ్ ఇంకా బ్యాలెన్స్ ఉండేసరికి ఎవరిని తీసుకున్నారనే విషయం బయటకు రాలేదు. చివరకు ఇప్పుడు ముందు అనుకున్న వాళ్లలో మృణాల్ ఠాకుర్‌ని ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో ఈమె హీరోయిన్‌గా చేసిన 'డకాయిట్' రిలీజ్ కానుంది. దీని ప్రమోషన్స్‌లో పాల్గొనేందుకు ప్లస్ 'పెద్ది' సాంగ్ చేసేందుకుగానూ రాబోయే కొన్నిరోజులు ఈమె హైదరాబాద్‌లోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ ఐటమ్ పాటలో చరణ్-మృణాల్‌తో పాటు జాన్వీ కపూర్ కూడా కాసేపు కనిపిస్తుందని అంటున్నారు. బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ విలేజ్ డ్రామాగా తెరకెక్కించారు. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్, జగపతిబాబు తదితరులు కీలక పాత్రలు చేశారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందించాడు. ఇప్పటికే రెండు పాటలు రిలీజ్ కాగా రెండూ సూపర్ హిట్ అయ్యాయి.



# ధనుష్‌కి జోడీగా రుక్మిణి..

తక్కువ టైంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్. సొంత భాషలో హిట్స్ ఉన్నప్పటికీ తెలుగు, తమిళంలో చేసిన చిత్రాలన్నీ డిజాస్టర్స్ అయ్యాయి. ప్రస్తుతం ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీలో హీరోయిన్‌గా చేస్తోంది. అయితే తమిళంలో చేసిన మూవీస్ ఫ్లాప్ అయినప్పటికీ.. ఇప్పుడు రుక్మిణి మరో అవకాశం దక్కించుకున్నట్లు తెలుస్తోంది. వరుస సినిమాలతో అలరిస్తున్న తమిళ హీరో ధనుష్.. ప్రస్తుతం విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో 'కర' మూవీ చేశాడు. మమిత బైజు హీరోయిన్. వచ్చే నెల 30న థియేటర్లలోకి రానుంది. మరోవైపు 'అమరన్' తీసిన రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలోనూ ధనుష్ ఓ సినిమా చేస్తున్నాడు. డీ55 పేరుతో రూపొందుతున్న ఈ చిత్రంలో సాయిపల్లవి, శ్రీలీల హీరోయిన్స్. సాయి అభయంకర్ సంగీతాన్ని అందిస్తున్నాడు. దీని తర్వాత ధనుష్ మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 'లబ్బర్ పందు' ఫేమ్ తమిళసన్ పచ్చముత్తు దర్శకత్వం వహించనున్నట్లు టాక్. ఇందులోనే దక్షిణాది క్రేజీ హీరోయిన్ రుక్మిణి వసంత్.. ధనుష్ సరసన నటించనుందట. ఇదే నిజమైతే వీళ్లిద్దరి కాంబోలో రూపొందే తొలి చిత్రం ఇదే అవుతుంది. ఈ ?ప్రాజెక్టుకి అనిరుధ్ సంగీంతమందించనున్నాడట. ఇందులో ప్రతినాయకుడిగా విజయ్ కుమార్ నటిస్తారని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

# విజయ్ సేతుపతికి జోడీగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్!

చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు నటుడు విజయ్ సేతుపతి. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఎడాపెడా చిత్రాలు చేస్తున్నాడు. తెలుగులో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ మూవీ చేస్తున్నాడు. ప్రస్తుతం వెట్రిమారన్ డైరెక్షన్‌లో శింబు హీరోగా నటిస్తున్న అరసన్ చిత్రంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. అలాగే మరికొన్ని సినిమాల్లోనూ యాక్ట్ చేస్తున్న ఈయన తాజాగా మరో కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. బాలీవుడ్ బ్యూటీ విడాముయుర్చి ఫేమ్ మగిళ్ తిరుమేణి దర్శకత్వంలో సినిమా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించనున్నట్లు భోగట్టా! ఇకపోతే ఇందులో విజయ్ సేతుపతికి జంటగా బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్‌ను నటింపజేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ ఆఫర్‌కుగానీ ఆమె ఒప్పుకుంటే కోలీవుడ్‌లో మరో క్రేజీ కాంబో షురూ అయినట్లే! మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చేవరకు ఆగాల్సిందే!



# 'స్పిరిట్' భామని రంగంలోకి దించుతున్న నాని?

టాలీవుడ్‌లో మినిమం గ్యారంటీ హీరోగా పేరు తెచ్చుకున్న నాని.. ప్రస్తుతం 'ప్యారడైజ్'తో బిజీగా ఉన్నాడు. మరోవైపు 'ఓజీ' సుజీత్ దర్శకత్వంలో త్వరలో ఓ మూవీని ప్రారంభించబోతున్నాడు. ఇవి కాకుండా మరికొన్ని లైన్‌లో ఉన్నాయి. ఇలా కెరీర్ పరంగా మంచి ఫామ్‌లో ఉన్న నాని.. ఇప్పుడు ఓ బోల్ బ్యూటీతో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు సిద్ధమయ్యాడట. పలు హిందీ చిత్రాల్లో నటించిన తృప్తి దిమ్రికి.. సందీప్ రెడ్డి వంగా తీసిన 'యానిమల్' మూవీ ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చిపెట్టింది. బాలీవుడ్‌లో వరస అవకాశాలు అందుకుంటూ బిజీ అయిపోయింది. ప్రస్తుతం తనకు లైఫ్ ఇచ్చిన సందీప్ వంగా తీస్తున్న 'స్పిరిట్'లో ప్రభాస్‌కి జోడీగా చేస్తోంది. మరి మెయిన్ లీడ్ లేదా సెకండ్ హీరోయిన్ అనేది తెలియాల్సి ఉంది. ఇదలా ఉండగానే ఇప్పుడు నాని చేయబోయే ఓ మూవీ కోసం తృప్తిని హీరోయిన్‌గా అనుకుంటున్నారట. ఒకవేళ ఇదే నిజమైతే తృప్తి.. టాలీవుడ్ ఎంట్రీ చిత్రం ఇదే కావొచ్చు. గత కొన్ని సినిమాలతో పాన్ ఇండియా మార్కెట్‌పై దృష్టి పెట్టిన నాని.. అందుకు తగ్గట్లే బాలీవుడ్‌లో మెల్లమెల్లగా గుర్తింపు తెచ్చుకునే పనిలో ఉన్నాడు. ప్రస్తుతం చేస్తున్న 'ప్యారడైజ్'లోనూ ఓ కీలక పాత్ర కోసం రాఘవ్ జ్యూయెల్ అనే నటుడితో కలిసి పనిచేస్తున్నాడు. ఇప్పుడు తృప్తి పేరు వినిపిస్తుంది. చూడాలి మరి ఇందులో ఎంత నిజముందో?



Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P., Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU